# మల్లేశ్వరంలో పాల బోనస్ పంపిణీ చేసిన జిల్లా చైర్మన్ చలసాని



**పెడన,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం మల్లేశ్వరం పాల సంఘం నందు 2024-25 ఆర్థిక సంవత్సరం యూనియన్ వారి 3 వ విడత బోనస్ కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు గురువారం అందించారు. 170 మంది పాల ఉత్పత్తి దారులకు రూ 2,12,880 లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు అర్జా వెంకట నగేష్ కృష్ణ మిల్క్ యూనియన్ ట్రస్ట్ సభ్యులు కాగిత జయరామ్ డాక్టర్ లింగం ప్రసాద్ పామర్రు పాల శీతల కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్ డాక్టర్ శివ రామ కృష్ణ సంఘ అధ్యక్షురాలు పేపేటి వీరమ్మ సూపర్ వైజర్ చొప్పకట్ల వర ప్రసాద్ కృత్రిమ గర్భోత్పత్తి సెమెన్ వర్కర్ మల్లికార్జున రావు వెటర్నరీ సిబ్బంది సంఘ పాలకవర్గ సభ్యులు పాల ఉత్పత్తి దారులు సిబ్బంది పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ రైతులకు 10 వెన్న శాతం కు 85 శాతం పాల ధర తో పాటుగా ప్రతి 4 నెలలకు 10 శాతం బోనస్ తో 93.50 శాతం దేశం లోనే అత్యధిక ధర చెల్లిస్తున్నాం అన్నారు. పశువులలో తిరగపోల్లె సమస్యల గురించి రైతులతో మాట్లాడి తగు సూచనలను చేయడం జరిగినది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి



**విస్సన్నపేట,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో బి జె ఆర్ నగర్ నందు కూటమి ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అందించే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధిగా పేదలకు వైద్య ఖర్చులు అందించే లక్ష్యంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి, గరిమెళ్ళ లోకేశ్వరరావు, వేమన నవీన్ సుధాకర్ స్టాలిన్ మేసుపాం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో సూపర్ డాడ్ వంటల పోటీలు



**పెడన,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐ సి డి ఎస్ ) ఆధ్వర్యంలో చెన్నూరులో గురువారం నాడు సూపర్ డాడ్ వంటల పోటీలు నిర్వహించారు. ఈనెల 9 వ తేదీ నుంచి23 వరకు పోషణ పక్వాడ్ కార్యక్రమం జరుగుతుంది. ఈ 15 రోజులపాటు ఆయా అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పలు రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు పసి పిల్లలకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానికంగా దొరికే పదార్థాలతో వయసుకు తగిన ఆహార పదార్థాలను తయారు చేసేందుకు మగవారితో వంటల పోటీలను ఏర్పాటు చేశారు. గర్భధారణ దశ నుంచి రెండు సంవత్సరాల వరకు తల్లి పోషణ శిశు సంరక్షణ కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పవల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ కార్యకర్త యర్రంశెట్టి పార్వతి గీత కుమారి సుజాత విజయలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవన, నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ పథకాల వరం

-పిఠాపురం సహాయ కార్మిక అధికారి పి.సతీష్



**పిఠాపురం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన కార్మికులు వినియోగించుకోవాలని పిఠాపురం సహాయ కార్మిక అధికారి పి. సతీష్ పిలుపునిచ్చారు. నమోదు చేసుకున్న నిర్మాణ కార్మికులకు వివిధ ఆర్థిక సహాయ పథకాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. వివాహ కానుక పథకం కింద రూ.20 వేల, ప్రసూతి సహాయం కింద రూ.20 వేల, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.20 వేల, సహజ మరణ పరిహారంగా రూ.60 వేల ఆర్థిక సాయం అందజేస్తారని వివరించారు. ఈ పథకాల ప్రయోజనాలు పొందాలంటే కార్మికులు తప్పనిసరిగా బోర్డులో నమోదు చేసుకుని ఉండాలని, ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. అర్హులైన కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9492555055 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఇంటర్ పరీక్షా ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

- సెకండ్ ఇయర్ యంపిసి విద్యార్థిని ఇనుగంటి వన్షిక కు 1000 కి 983 మార్కులు



**మైలవరం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల ఫలితాల్లో ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని రెజొనెన్స్ (ఎస్.ఆర్.ఎస్.వి.ఆర్.జి.ఎన్.ఆర్) జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థు లను ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్ ఎస్.వి.సుధాకర్ రావు, లయన్ ఎస్.వి.ఎన్. నివృత్ రావు అభినందించారు. కళాశాల విద్యార్థులుసాధించిన ఉత్తమ ఫలితాలలో సెకండ్ ఇయర్ యంపిసి విద్యార్థిని ఇనుగంటి వన్షిక 1000 మార్కులకు గాను 983 సాధించి మెరుగైన స్థానాన్ని దక్కించుకుంది. బింగి హరిప్రియ 964, బత్తుల కావ్య 955, వేముల సుస్మిత 951 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం యంపిసి లో సానగాని శృతి, పీట్ల ఉషశ్రీ లు 470 మార్కుల గాను 463 మార్కులు సాధించగా, పంపి నిహారిక, గుండు బోయిన రిషిత లు 460 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం బైపిసి లో కందుల వెంకటేశ్వరమ్మ 455 మార్కులకు గాను 447 మార్కులు, నల్లమోతు ఆక్సా స్మైలీ 446, పచ్చి గోళ్ళ లాస్య 442, కె.డింపుల్ చంద్రిక 442 మార్కులు సాధించారు. యంపిసి లో 21 మంది విద్యార్థులు 450 కి పైగా మార్కులు సాధించార ని, 57 మంది విద్యార్థులు 400 కు పైగా మార్కులు సాధించినట్లు రెజొనెన్స్ కళాశాల సీఈవో గౌతం తెలియజేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయు లు,విద్యార్థుల తల్లిదండ్రులు కృషి మరువలేనిద ని వారికి గౌతం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

# నవయుగవైతాళి కుడు జయంతి వేడుకలు..



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు నవయుగ వైతాళికుడు సంఘసంస్కర్త, స్త్రీ విద్య కోసం అవిరళ కృషి, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, సమాజాన్ని ఉద్ధరించిన కవి కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. సమాజంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, దెయ్యాలు భూతాలు లేవని దొంగ స్వామీజీలు భావాలను ప్రశ్నించి స్మశానాల్లో స్వయంగా సంచరించి దెయ్యాలు భూతాలు లేవని ఆనాటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా సమాజాన్ని జాగ్రతం చేసిన గొప్ప వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులు. వివేక వర్ధిని అనే పత్రిక ద్వారా తన బోధనల కన్నా రచనల ద్వారా సమాజాన్ని మార్చవచ్చని నమ్మి ఆచరించి చూపిన గొప్ప పాత్రికేయుడు వీరేశలింగం పంతులు. ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా సమాజ పరిస్థితులను నాటి తరం విద్యార్థులకు వివరించి సమాజాభివృద్ధికి తోడ్పడ్డారు. 1881 లో మొట్టమొదటి వితంతు పునర్వివాహం జరిగి సమాజంలో ఆడవాళ్ళ పట్ల ఆరాధ్య దేవుడైనాడు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా, స్త్రీ కి విద్య నేర్పించడం ద్వారా సమాజ స్థితిగతులు మెరుగుపడతాయని నమ్మి తన భార్య సహాయంతో బాలికల పాఠశాలను స్థాపించిన గొప్ప విద్యావేత్త,అవినీతి, వేశ్య వృత్తి వల్ల సమాజం కుటుంబ వ్యవస్థ అధోగతి పాలవుతుందని, స్త్రీలు తమ వ్యక్తిత్వాన్ని కోల్పోతారని, స్త్రీ కష్టపడి పనిచేయడం ద్వారా గౌరవం పెరుగుతుందని మహిళలను మార్చిన గొప్ప సంఘసంస్కర్తగా గుర్తించబడ్డారు. తెలుగు ఉపాధ్యాయులకు శివ నాగరాజు వీరేశలింగం పంతులు తెలుగు భాషకు విశేష సేవ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు బి జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అవసరం మేరకే రసాయనకు ఎరువులు వాడాలి-ఆత్మ పిడి డా.మాధవి లత

- జి.కొండూరు ఆర్ ఎస్ కె లో ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన







**జి.కొండూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** రైతులు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి అవసరం మేరకే రసాయనిక ఎరువులు వాడాలని ఎన్టీఆర్ జిల్లా ఆత్మా ప్రాజెక్టు డైరెక్టర్ డా.మాధవి లత పేర్కొన్నారు. జి.కొండూరు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)వారి ఆధ్వర్యంలో రైతులకు మరియు వ్యవసాయ సిబ్బందికి ఎరువుల వాడకంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.మాధవి లత మాట్లాడుతూ రసాయనిక ఎరువులకు బదులు గా కొంత మొత్తంలో జీవన ఎరువులైన అజొల్ల, అజిటో బాక్టర్ వంటి ఎరువులను ఉపయోగించి భూమి యొక్క సారవంతాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు.

**ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ :** జి.కొండూరు రైతు సేవ కేంద్రంలో ఆర్ ఎస్ కె సిబ్బందికి, ఐసీ ఆర్ పి లు మరియు ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకు లు యం.శ్రీనివాసరావు,ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.మాధవి లత స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సి.హెచ్.సూరిబాబు పాల్గొన్నారు.

# సిపెట్ డిప్లొమా కోర్సులకై ఆన్లైన్ విధానంలో దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** "సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ ఱ టెక్నాలజీ విజయవాడలో 10వ తరగతి విద్యార్హతతో 3 సం.ల వ్యవధి గల డిప్లోమా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ (డి.పి.టి.), డిప్లోమా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ (డిపిఎంటి), బి.యస్సీ (బిఎస్సీ.) విద్యార్హతతో 2 సం.లు వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లోమా ఇన్ ప్లాస్టిక్స్ ప్రాసెస్సింగ్ అండ్ టెస్టింగ్ అనే 3 కోర్సులకై ఆన్లైన్ విధానంలో https://cipet26.onlineregistrationform.org/CIPET/ అనే లింకు ద్వారా మే 28, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ఱ హెడ్ డా. సిహెచ్ శేఖర్ తెలిపారు. ఈ కోర్సులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి "ఫీజు రీయింబర్స్మెంట్" సదుపాయం ఉందని, సిపెట్ అడ్మిషన్ టెస్ట్ (కాట్) ను జూన్ 7, 2026 నాడు నిర్వహించి అందులో వచ్చిన ర్యాంక్ ఆధారంగా విజయవాడ కేంద్రంలో గల 150 సీట్లను భర్తీ చేస్తారని తెలిపారు. దరఖాస్తు రుసుము 250/- ఎస్సీ ఎస్టీలకు మరియు ఇతరులకు 500/-. ఈ కోర్సులను పూర్తిచేసిన వారికి ప్లాస్టిక్స్ రంగంలో గల బహుళ జాతి సంస్థ(ఎం. ఎన్.సి.) ఱ అనుబంధ సంస్థలలో జూనియర్ ఇంజనీర్ (ప్రొడక్షన్), మౌల్డ్ డిజైనర్ ఱ మేకర్, జూనియర్. ఇంజనీర్ (మైంటెనెన్స్), క్వాలిటీ కంట్రోల్ విభాగాలలో ఇన్స్పెక్టర్ వంటి ఉద్యోగ అవకాశాలు కలవని, ప్రారంభ వేతన స్థాయి నెలకు =ం. 18,000/- నుంచి =ం.25,000/- వరకూ ఉంటుందని, సగటు (సాధారణ) విద్యార్థులకు కూడా మెరుగైన విజయాన్ని అందిస్తాయని శ్రీ శేఖర్ వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు, ఇతర వివరాలకై ఎస్ రామకృష్ణ 9398535697 నెంబర్ లో నేరుగా సంప్రదించాలని శ్రీ శేఖర్ సూచించారు.

# పారదర్శకంగా ఇసుక సరఫరా చేయాలి



**అమలాపురం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** భవన నిర్మాణ రంగానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకమైన విధానంలో డిమాండు మేరకు ఇసుకను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సంబంధిత శాఖలను దేశించారు. కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో చైర్మన్ జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యా ప్తంగా రుతుపవనాల సీజన్ వర్షాకాలంలో సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నులు భవన నిర్మాణ రంగా అవసరాలకు నిల్వలు చేయాలని ఆదేశించా రు. జొన్నాడ ఇసుక స్టాక్ పాయింట్ వద్ద 1 . 5 లక్షలు మెట్రిక్ టన్నులు, కపిలేశ్వ రపురంలో 1 లక్ష మెట్రిక్ టన్నులు,రావులపాడు వద్ద నాలుగు లక్షలు, ఆల మూరు నందు రెండు లక్షలు మెట్రిక్ టన్నులు నిల్వలు ఉంచాలన్నారు. ఐదు మాన్యువల్ ఇసుక రీచులకు టెండర్లు ఖరా రుకు గుత్తేదారులు రానందున వాటిని సెమీ మేకనైజ్డ్ రీచ్యువల్ గా మార్చి టెండర్లు పిలవాలన్నారు. పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలు సంబంధించి పనులను వేగవంతం చేయాలన్నారు. టాస్క్ ఫోర్స్ టీములు నియ మించి వారంలో కనీసం ఒకసారి తనిఖీ చేసేందుకై చర్య లు గైకొనాలని ఆదే శించారు అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ప్రజలు కూడా అక్రమ రవాణా గురించి సమాచారం అందించి ప్రభుత్వానికి సహకరించాలన్నారు.?జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ రంగ డిమాండుకు అనుగుణంగా ఇసుక పారదర్శకంగా సరఫరా కావాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక లభ్యత, సరఫరా,అక్రమ రవాణా నిరోధానికి తీసుకో వాల్సిన చర్యలపై కమిటీ సభ్యులతో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకు న్నారు.?నిరంతర పర్య వేక్షణలో భాగంగా జిల్లా లోని అన్ని ఇసుక రీచ్‌లలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం తవ్వకాలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశిం చారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. ప్రభుత్వం నిర్ణ యించిన ధరలకే వినియో గదారులకు ఇసుక అందేలా చూడాలని, ఎక్కడైనా అధిక ధరలకు విక్రయిస్తే సీజ్ చేయాలని కలెక్టరు ఆదేశించారు.?అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలపై నిఘా ఉంచేందుకు జిల్లా సరిహద్దుల్లోనూ, ప్రధాన రహదారుల్లోనూ చెక్ పోస్టులను బలోపేతం చేయాలని పోలీసు, రెవెన్యూ శాఖలకు సూచించారు. ?వర్షాకాలం దృష్ట్యా ఇసుక కొరత రాకుండా ముంద స్తుగా స్టాక్ పాయింట్లలో తగినంత నిల్వలు ఉంచే దుకు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. ఇసుక రవాణా చేసే వాహనాలు తప్పనిసరిగా అనుమతులు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి.మమ్మీ, పి.భాగ్యవతి, డిటిఓ డి.శ్రీనివాసరావు ,భూగర్భ గనుల శాఖ ఏడి బి అశోక్ కుమార్, జల వనరుల శాఖ డి ఈ సుబ్బారావు,ఆర్ అండ్ బి ఎస్ సి బి రాము,డిపిఓ శాంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన నియోజకవర్గం కోసం ఎమ్మెల్యే యార్లగడ్డ కృషి

- ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి ఒక్కరికి తప్పనసరి వైద్యపరీక్షలు
- టౌన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ధృడశంకల్పంతో పనిచేస్తున్న శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజలందరికి పి హెచ్ సి ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బీపీ, బ్లడ్ టెస్టులు చేయించి, అవసరమైనవారికి వైద్యసహాయం అందిచమన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాపులపాడు మండల హనుమాన్ జంక్షన్, ఇందిరా నగర్ లో ఉచిత స్క్రీనింగ్, బ్లడ్ టెస్టులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, మండల కార్యనిర్వాహక కార్యదర్శులు మొవ్వ వేణుగోపాల్, వరి గంజి కిషోర్, పిఎసిఎస్ చైర్మన్ వడ్డీ నాగేశ్వరరావు, పొట్లూరి ఫణి, డాక్టర్ మధు, డాక్టర్ ప్రియ, ఆశ వర్కర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్. టి. ఆర్. జిల్లా హెచ్. ఇ. సి. గ్రూప్ లో టాపర్ మాధురి

- ప్రయివేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యాభోదన



**విజయవాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్. ఇ. సి. గ్రూప్ లో అత్యధిక మార్కులు సాధించిన యు. మాధురి జిల్లా టాపర్ గా నిలిచింది. మాధురీకి 500 మార్కులకు గాను 466 సాధించింది. తెలుగు లో 100 కి 100 హిస్టరీ లో 100 కి 99 అత్యధిక మార్కులు పొందటం విశేషం. హిస్టరీ సబ్జెక్టు లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం మార్కులు మాధురి సొంతం చేసుకుంది. అత్యున్నత స్థాయిలో మార్కులు తెచ్చుకున్న మాధురిని కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యామాధురి, తెలుగు అధ్యాకురాలు రూపశ్రీ, చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి, ఇంగ్లీష్ అధ్యాపకులు మహేష్, పరిమళ, సివిక్స్, ఎకనామిక్స్ అధ్యాపకులు శేఖర్ బాబు, సురేష్, అనితకుమారి, షేక్ ఖాసీం పీరా లు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని మాధురి మాట్లాడుతూ తాను అత్యధిక మార్కులు సాధించడం వెనుక తన లెక్చరర్స్ కృషి ఎంతో ఉందని, వారు తనను అన్ని విధాలుగా ప్రోత్సహించడం వలన మంచి మార్కులు సాధించగలిగానని తెలిపింది. ఇంకా మార్కులు పెంచుకోవడానికి బెటర్మెంట్ రాస్తానని పేర్కొంది. ప్రయివేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యని బోధిస్తున్నారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ కళాశాలల్లో చేరి ర్యాంకులు సాధించ వచ్చని మాధురి తెలిపింది. నా లెక్చరర్స్ సూచనలు, సలహాల మేరకు సివిల్స్ సాధించడమే తన ధ్యేయమని మాధురి తెలిపింది.

# నూతన కార్యవర్గానికి అభినందనలు

-టిడిపి సీనియర్ నాయకులు ఎన్ టివి ప్రసాద్



**విస్సన్నపేట,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన టిడిపి కొత్త టీమ్ కు తిరువూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు నెక్కలపు (ఎన్టీవీ ప్రసాద్ ) ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఆశిష్ లాల్, అధికార ప్రతినిధి శ్రీదేవి ఉండవల్లి, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి శావల దేవదాత్ తదితరులకు ఆయన పెద్దలకు శుభాకాంక్షలు పిన్నలకు ఆశీస్సులు అందించారు.

# టి.డి.పి. జాతీయ ఉపాధ్యక్షులు నూకసాని బాలాజీ కి అభినందన వెల్లువ



**విజయవాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యకులుగా నియమింపబడిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు వెల్లువెత్తాయి. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, జాతీయ ఓ. బి .సి.సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నలఘాటి మల్లిఖార్జున నాయుడు యాదవ్, మార్కాపురం ద్వారకా హోటల్ అధినేత పాముల సూర్యనారాయణ యాదవ్, అడ్వకేట్ జాజుల శ్రీనివాస్ యాదవ్, చింబోతుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన శ్రీవిన్యా!!

**రాష్ట్ర స్థాయి ర్యాంకరుకు మున్నూరు కాపు ఘన సన్మానం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** యైటింక్లయిన్ కాలనీకి చెందిన ఆంద్రస శ్రీ విన్యా పటేల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో 468మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ విశేష ప్రతిభను అభినందిస్తూ గురువారం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సాధారణ డ్రైవర్ వృత్తిలో ఉన్న లక్ష్మణ్-సుమలత దంపతుల కుమార్తె అయిన శ్రీ విన్యా, గతంలో పదో తరగతిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. కరీంనగర్‌లోని కాకతీయ జూనియర్ కళాశాలలో ఎం.పి.సి చదువుతున్న ఆమె, క్రమశిక్షణతో కూడిన కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాన్ని సాధించినట్లు సంఘ సభ్యులు కొనియాడారు. కాశెట్టి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పట్టుదలతో చదివి విజయం సాధించిన ఆమెను విద్యా కుసుమంగా అభివర్ణిస్తూ కాలనీ వాసులు అభినందనలు తెలిపారు

# ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించండి

**ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం**




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (వార్తాప్రభ):** రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నాలుగో రోజు భాగంగా ఆర్సీ పూరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గంగారం,బీహెచ్ఈఎల్ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించడం,వాహనాల్లో సైడ్ వ్యూ అద్దాలు కలిగి ఉండటం, డ్రైవింగ్‌కు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 30 మంది ఆటో డ్రైవర్లను గంగారం ప్రాంతంలోని వాసన్ ఐ కేర్ కేంద్రానికి తీసుకెళ్లి వైద్య బృందంతో కంటి పరీక్షలు నిర్వహించారు.డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణ కూడా రోడ్డు భద్రతలో కీలకమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆర్సీ పూరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ పర్యవేక్షణలో నిర్వహించారు.

# డంపింగ్ యార్డులో కుళ్లి పోయిన మృతదేహం.



**కూకట్ పల్లి, ఏప్రిల్ 16(వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం కైతలాపూర్ దంపింగ్ యార్డ్ చెత్త కుప్పలో బుధవారం సాయంత్రం 45-50 వయసు కలిగిన గుర్తు తెలియని మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైంది. నరసింహ అనే వ్యక్తి డయల్ 100 కు సమాచారం ఇవ్వడంతో కూకట్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్ పల్లి పోలీసులు

# ట్రెండీ మాటలు, ట్రూ భావాలు!!




బీ కేర్ ఫుల్ అని మొదలైన మాటల్లో
దాగి ఉన్న ఆప్యాయత ఎవరు చూస్తారు?
ఓహ్ మై గాడ్ అంటూ ఆశ్చర్యపడే క్షణాల్లో
జీవితం కొత్త మలుపులు చూపిస్తుంది!!
సారీ అనే చిన్న పదంలో
పెద్ద పెద్ద తప్పులు కరిగిపోతాయి
హెల్ప్ అని పిలిచే గొంతులో
ఒక నిస్సహాయత నిశ్శబ్దంగా వినిపిస్తుంది!!
థాంక్స్ చెప్పే అలవాటులో
గౌరవం గుండెల్లో పెరుగుతుంది
చిన్న చిన్న ఇంగ్లీష్ పదాలు అయినా
మన భావాలకు బ్రిడ్జ్ లా మారుతాయి!!
స్టేటస్ లో, చాట్ లో, కాల్ లో
మాటలు మారినా మనసు అదే ఉంటుంది
మోడర్న్ లైఫ్ లో వేగం పెరిగినా
అనుభూతులు మాత్రం నెమ్మదిగా నడుస్తాయి!!
ఎమోజీల వెనుక దాగి ఉన్న ఫీలింగ్స్
అర్థం చేసుకున్నవాళ్లే నిజమైనవాళ్లు
మాటలు ట్రెండ్ అవుతుంటే
మనసు మాత్రం సింపుల్ గానే ఉంటుంది!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని, 9849555485

# హెల్మెట్ మర్చిపోవద్దు!!

**● జరిమానా కోసం కాదు.. భద్రత కోసమే ● ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గురువారం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక హెల్మెట్ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు వాహనదారులకు రోడ్డు భద్రతపై కీలక అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం జరిమానాల నుండి తప్పించుకోవడానికి మాత్రమే కాకుండా ప్రాణ రక్షణ కోసం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. చాలా మంది వాహనదారులు నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ సిబ్బందితో కలిసి రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడిని ఆపి, నిబంధనలు పాటించని వారికి కౌన్సెలింగ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనల పట్ల చైతన్యపరిచారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించడంతో పాటు, భవిష్యత్తులో ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని సీఐ రాజేశ్వరరావు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లోకల్ ట్రాఫిక్ సిబ్బంది ఈ తనిఖీల్లో చురుగ్గా పాల్గొని వాహనదారులకు దిశానిర్దేశం చేశారు.

# కన్నీటి బస్సుచక్రం!!

**● 22 నుండి ఆర్టీసీలో సమ్మె సైరన్? ● ఆకలి కేకలు - ప్రభుత్వం వింటుందా? ● కష్టాల ఊబిలో స్టీరింగ్ పట్టిన చేతులు ● ఆర్టీసీలో 'మహాలక్ష్మి' వెలుగులు ● కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లేనా? ● లోడ్ పెరిగింది.. లైఫ్ తగ్గింది అని బాధ ● విలీనం కాలా... వీడని బకాయిల గోల**




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్టిసి)లో మరోసారి సమ్మె సెగలు కనిపిస్తున్నాయి. తమ సుదీర్ఘ కాలపు డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం, యాజమాన్యం జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ, కార్మిక సంఘాలు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నాయి. వేల సంఖ్యలో ఉన్న కార్మికుల భవిష్యత్తు ఇప్పుడు సందిగ్ధంలో పడటంతో, రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థపై దీని ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. సమ్మెకు ఏప్రిల్ 22 నుంచి ఒక్క బస్సు కూడా డిపోల నుండి కదలదు అని పిలుపునిచ్చాయి సంఘాలు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:** వేతన సవరణ (పి.ఆర్.సి.) అమలు: 2017 మరియు 2021కి సంబంధించిన పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త వేతన సవరణను అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. డీఏల విడుదల: గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సుమారు 8 నుంచి 9 కరువు భత్యం వాయిదాలను తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నారు. సిసిఎస్ నిధుల చెల్లింపు: కార్మికుల వేతనాల నుండి మినహాయించిన కో-ఆపరేటివ్ సొసైటీ నిధులను యాజమాన్యం ఇతర అవసరాలకు వాడటంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ సొమ్మును వడ్డీతో సహా చెల్లించాలని వారు కోరుతున్నారు. అధిక పని ఒత్తిడి: 'మహాలక్ష్మి' పథకం అమలు తర్వాత బస్సుల్లో రద్దీ పెరిగినా, దానికి తగ్గట్టుగా కొత్త బస్సులు, సిబ్బందిని పెంచకపోవడంతో డ్రైవర్లు, కండక్టర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.

**విలీన ప్రక్రియపై నీలినీడలు** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు గతంలో ప్రకటించినప్పటికీ, దానికి సంబంధించిన సర్వీస్ రూల్స్, ఇతర ప్రయోజనాలపై స్పష్టత లేకపోవడం కార్మికుల్లో అభద్రతా భావాన్ని కలిగిస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో విలీన ఫలాలు అందాలని వారు కోరుతున్నారు.

**ప్రభుత్వ స్పందన కోరుతున్న యూనియన్లు** ప్రజలకు ఇబ్బంది కలిగించాలని అనుకోవడం లేదు, కానీ మా పొట్ట కొడుతుంటే చూస్తూ ఊరుకోలేం. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలవాలి, లేదంటే సమ్మె తప్పదు," అని కార్మిక సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతానికి కార్మిక సంఘాలు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతుండటంతో, ప్రభుత్వం చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరిస్తుందో లేదో వేచి చూడాలి. ఒకవేళ సమ్మె గనుక జరిగితే రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రయాణికులకు ఇబ్బందులు తప్పవు.

# చందా నగర్ లో "నారీ శక్తి వందన్" పాద యాత్ర





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (వార్తాప్రభ):** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన నేపథ్యంలో చందానగర్ డివిజన్‌లో నారీశక్తి వందన్ పాదయాత్ర నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు జరిగిన ఈ పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి,జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నాయకత్వంలో భారీగా కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కోట్లాది మహిళల ఆశయాలకు ప్రతిరూపమని పేర్కొన్నారు.దేశ రాజకీయాల్లో ఇది కొత్త దిశను చూపుతుందని,మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.గతంలో మాటలకే పరిమితమైన మహిళా సాధికారతకు,అమలులో రూపం ఇచ్చిన నాయకుడు ప్రధాని మోదీ అని అన్నారు.పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు వల్ల పాలనలో పారదర్శకత,నాణ్యత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.మహిళల సమస్యలకు వేగంగా పరిష్కారాలు లభించే అవకాశం ఉంటుందని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో-బేటీ పడావో,ఉజ్వల యోజన,స్వచ్ఛ భారత్,ప్రధానమంత్రి ఆవాస్ యోజన,జనధన్ యోజన వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజిక బలం పెరిగిందన్నారు.నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ నాయకత్వ స్థానాలకు ఎదుగుతున్నారని పేర్కొన్నారు.'నారీ శక్తి వందన్ అధినియమ్' ద్వారా మహిళలు చట్టసభల్లో కీలక పాత్ర పోషించే దిశగా ఇది మహత్తర నిర్ణయమని తెలిపారు.వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు రాష్ట్ర,జిల్లా,డివిజన్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీగా పలికిన కొబ్బరికాయ వేలం ధర



**మల్కాజిగిరి : ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె వెంకన్న ,ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో కొబ్బరి కాయ, పూజ ద్రవ్యాలు అమ్ముకొనుటకు వేలం పాట ను నిర్వహించారు. ఒక సంవత్సర కాలం పరిమితి గల వేలం పాటలో పాల్గొన్న పాటదారులలో అత్యధిక వేలం పాట ను యాదమ్మ 3,80,000 ( అక్షరా మూడు లక్షల ఎనబై వేలుకు) కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకోనుటకు వేలం పాటను కైవసం చేసుకున్నారు. 15 మే 2026 నుంచి వచ్చే సంవత్సరం 16 మే 2027 వరకు పాట అమలులో ఉంటుంది.పాట సమయంలో సూచించిన నిబంధనలకు లోబడి అమ్ముకోవాలని ఆలయ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ముదుంబై వెంకట రమణా చార్యులు , డా తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాది శంకర్ , హేమంత్ కుమార్, పి గణేష్(కన్నా), సంజీవ్ రవీంద్రారెడ్డి, అనిత, పద్మావతి,సురేష్ సింగ్ , భక్తులు కామేష్ రావు , లక్ష్మణ్ పద్మావతి ,వెంకటా చారి, ఏం స్వామి పాల్గొన్నారు.

# వయోవృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి- కే లక్ష్మి




**మల్కాజిగిరి : ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వయో వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని మిర్జాల్‌గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కే. లక్ష్మి అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా లక్ష్మీ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం మిర్జాల్‌గూడ లోని సెయింట్ ఆంథోనీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆమె నిత్యవసర సరుకులతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ కుమార్, విజయ వినాయక ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సిరిగిరి రాజు, పివి సత్యనారాయణ, రాజు ముదిరాజ్ శ్రీకాంత్ మోహన్ యాదవ్ బిట్టు పాల్గొన్నారు.

## హైదరాబాద్

# నిధుల దుర్వినియోగానికి చెక్!!

**సొంత వాహనాలతోనే కాలువల పూడికతీత**
**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగర పాలక సంస్థ సొంత వాహనాలు, సిబ్బందితో ప్రధాన కాలువల్లో పూడిక తీత పనులు చేపడుతూ, కాంట్రాక్టుల పేరిట జరిగే నిధుల దుర్వినియోగానికి చెక్ పెడుతున్నామని మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. 40వ డివిజన్ ఉల్లిగడ్డల బజార్‌లో స్థానిక కార్పొరేటర్ జయప్రదతో కలిసి పర్యటించిన ఆయన, గతంలో తూతూమంత్రంగా జరిగిన పనుల వల్ల మురుగునీరు ఇళ్లలోకి వచ్చేదని, అందుకే ఈసారి స్పెషల్ డ్రైవ్ ద్వారా శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. డ్రెయిన్ ఆక్రమణలు ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాల్లో పూడిక తొలగిస్తున్నామని, ప్రజలు కాలువల్లో చెత్త వేయకుండా సహకరించి స్వచ్ఛ రామగుండం ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. ఏళ్ల తరబడి నిలిచిపోయిన పూడికను భారీ యంత్రాలతో తొలగించి ఎప్పటికప్పుడు తరలిస్తుండగా, మేయర్, అధికారులు స్వయంగా శ్రమదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొనగా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అల్పాహార సౌకర్యం కల్పించారు. నిధుల ఆదా లక్ష్యంగా సాగుతున్న ఈ పనులను పాలకవర్గం దగ్గరుండి పర్యవేక్షిస్తూ వర్షాకాలానికి ముందే కాలువలను సిద్ధం చేస్తోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలం...

**టి ఆర్ వి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మొనార్ దుర్గాప్రసాద్**



**జవహర్ నగర్, ఏప్రిల్ 16:(వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జవహర్ నగర్ సూర్య నగర్ కాలనీలో రాష్ట్రప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేషానికి టీఆర్వీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ మున్న. రాష్ట్ర అధ్యక్షులు డా,, షేక్ నయీమ్. రాష్ట్ర హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాపుతూ, రాష్ట్రంలో ఉన్న దివ్యంగుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ప్రధానంగా దివ్యాంగులకు 6000 రూపాయలు ఆసరా పింఛన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం ఈరోజు వరకు కూడా అమలు చేయకపోవడం దారుణం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో వారి యొక్క అసమర్థత పాలనకు నిదర్శనం అని అన్నారు. ఎన్నికల ముందుకు దివ్యాంగులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చెయ్యాలని ప్రభుత్వని విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో టి ఆర్ వి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుతారి రమేష్ ను నియమిస్తూ వారికి నియామక పత్రాన్ని అందించడం జరిగింది.

# ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్. గ్రేటర్ నూతన కమిటీ అధ్యక్షునిగా జి అరుణ్ కుమార్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్ ) ఆందోళన వ్యక్తం చేసింది.ముజాఫర్ అహ్మద్‌నగర్‌లోని తాంద్ర రామచంద్రయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి మాట్లాడుతూ,ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.డిగ్రీలు పూర్తి చేసిన వారు కూడా డెలివరీ సేవల్లో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమావేశానికి ఎం.శ్రీకాంత్ అధ్యక్షత వహించారు.అనంతరం గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీని ప్రకటించారు.అధ్యక్షుడిగా జి.అరుణ్ కుమార్,కార్యదర్శిగా ముత్తన్నగారి శ్రీకాంత్,కార్యని ర్వాహణ అధ్యక్షుడిగా సాయి యాదవ్, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్,సహాయ కార్యదర్శిగా ఎస్.ఈశ్వర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్‌గా నవీన్ యాదవ్, కోశాధికారిగా జె.డి.గణేష్‌ను ఎన్నుకున్నారు.యువజన రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్ మాట్లాడుతూ విద్యలో జరుగుతున్న అక్రమాలపై పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇస్లావత్ దశరథ్ నాయక్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జవసత్వానికే టీడీపీ పెద్ద పీట

తెలుగుదేశం పార్టీ కొత్త తరాన్ని ప్రోత్సహిస్తోంది. అదే క్రమంలో పార్టీలో సీనియర్లు గా ఉన్న వారి కుమారులు కానీ కుమార్తెలు కానీ రాజకీయాల్లో ఆసక్తిగా ఉంటే వారికి కూడా అవకాశాలు కల్పిస్తోంది. అయితే కేవలం వారసత్వంతో పదవులు అందుకుంటామంటే అది టీడీపీలో కుదరదు అన్నది తాజాగా ఆ పార్టీ ప్రకటించిన జాతీయ రాష్ట్ర కమిటీలను చూస్తే అర్థం అవుతోంది అని అంటున్నారు. వారసత్వం అన్నది ఎంట్రీ కార్డు మాత్రమే అని ఆ మీదట పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి జనంలో ఉంటూ వారి ఆదరణను సంపాదించుకున్న వారికే పార్టీ ప్రోత్సహించి పెద్ద పీట వేస్తుందన్న సందేశం తాజాగా పార్టీ పదవుల పందేరంలో ఉందని గుర్తు చేస్తున్నారు.ఉత్తరాంధ్రా జిల్లాలలో చూసుకుంటే దివంగత నేత ఎర్రన్నాయుడు కుమారుడు రామ్మోహన్ నాయుడు 2014లో తొలిసారి ఎంట్రీ ఇచ్చి ఆ మీదట వరసగా మూడు సార్లు అదే శ్రీకాకుళం లోక్ సభ సీటు నుంచి గెలిచి హ్యాట్రిక్ ఎంపీ అయ్యారు కేంద్ర మంత్రిగా ఉన్నారు. దాంతో ఆయన సేవలను పార్టీ గుర్తిస్తూ అన్ని రకాలుగా ప్రమోషన్స్ ఇస్తోంది. తాజాగా ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా మరోసారి పార్టీలో అందలం దక్కింది. దాంతో రామ్మోహన్ నాయుడు వారసత్వంతో కాదు తన సత్తాతోనే ఈ స్థాయిని అందుకున్నారు అన్న సంకేతాన్ని పార్టీ తానుగా ఇచ్చినట్లు అయింది అంటున్నారు.కేవలం రామ్మోహన్ మాత్రమే కాదు అదే శ్రీకాకుళం జిల్లాకు చెందిన గౌతు కుటుంబ వారసురాలు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకి కూడా రాష్ట్ర కమిటీలో ప్రధాన కార్యదర్శిగా కీలమైన అవకాశం దక్కింది. ఆమె తాత గౌతు లచ్చన్న సర్దార్ బిరుదుతో పాటు బీసీల పెన్నిధిగా ఉన్నారు. అలాగే ఆమె తండ్రి శివాజి మంత్రిగా ఎమ్మెల్యేగా పనిచేశారు. వారి వారసత్వంతో వచ్చినా శిరీష పార్టీ కోసం కష్టపడుతూ జనంతో ఉంటూ వస్తున్నారు. పలాసలో పార్టీని పటిష్టం చేశారు దాంతోనే ఆమెకు ఈ గౌరవం గుర్తింపు లభించాయని అంటున్నారు;అదే విధంగా పార్టీలో మరో కీలక నాయకుడు అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ కి కూడా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి దక్కింది. ఆయన నర్శీపట్నంలో తన బలాన్ని చూపుతున్నారు. పార్టీని అక్కడ గట్టిగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. ఇక మాజీ స్పీకర్ ప్రతిభాభారతి కుమార్తెగా రాజకీయ ప్రవేశం చేసినా తనకంటూ ఒక స్థానన్ని టీడీపీలో సాధించిన కావలి గ్రీష్మకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పదవి ఇచ్చారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శుల జాబితాలో మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు కుమారుడికి చోటు కల్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు కుమారుడు కిడారి శ్రావణ్ కుమార్ కి ఈ పదవి లభించింది. ఇక అనేక మంది మాజీ మంత్రులు కానీ ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారి వారసుల విషయంలో పార్టీలో ఇంకా బాగా పనిచేయమని సందేశం ఇచ్చినట్లుగా చెబుతున్నారు. పనిచేస్తేనే పదవులు అన్నది టీడీపీ విధానంగా ఉందని చెబుతున్నారు. అందుకే కొత్తగా పార్టీలో ఉన్న అనేక మందికి ఏ రాజకీయ వారసత్వం లేని వారికి కూడా కీలక పదవులు దక్కాయని స్పష్టం చేస్తున్నారు.

## విజయవాడ నగర అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**- జిల్లా కలెక్టర్, విజయవాడ నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ గురువారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా నగరంలోని మినీ ఎస్టిపిల పురోగతి, డివిజన్ల పెంపు, జనగణన శిక్షణ కార్యక్రమాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. అలాగే, వివఎంసి సిబ్బందిలో క్రీడా స్పూర్తిని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రీడా కార్యక్రమాలను ఏప్రిల్ 25, ఏప్రిల్ 26 తేదీలలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి. చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.50వేల ఆర్థిక సహాయం



**చేజర్ల ఏప్రిల్ 16 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని చిత్తలూరు గ్రామంలో ఇటీవల హఠాన్మరణం చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు సిద్ది మురళీకృష్ణ సిద్ది హరీష్ కుమార్ ల కుటుంబాలకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి రూ.50వేలు ఆర్థిక సహాయం అందచేశారు. గురువారం చిత్తలూరు లోని వారి నివాసానికి వెళ్లిన విక్రమ్ రెడ్డి మృతికి గల కారణాలను కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.25వేల వంతున మొత్తం రూ.50వేలు ఆర్థిక సహాయంగా అందచేశారు. పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా చేజర్ల మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బోయళ్ల మాలకొండారెడ్డి వారికి ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున ఆర్థిక సహాయం అందచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ఎడ్లపల్లి శ్రీనివాసులు ముఖ్య నాయకులు ఉన్నారు.

## చేతి వృత్తి దారులు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చేతి వృత్తిదారుల ఆత్మగౌరవం,సంక్షేమం, వృత్తుల పరిరక్షణ ధ్యేయంగా నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేతి వృత్తిదారుల సమస్యలపై చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా చేతి వృత్తి దారులు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆంధ్ర ప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు పిలుపునిచ్చారు . గురువారం దాసరి భవన్ లో సమాఖ్య జిల్లా అధ్యక్షులు తాడిపైడయ్య అధ్యక్షతన జరిగిన చేతి వృత్తి దారుల సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో చేతి వృత్తి దారుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం చేతి వృత్తి దారుల సమస్యలను పట్టించుకోవడం లేదు.గత ప్రభుత్వం చేతి వృత్తి దారులను మోసం చేసేందుకు 56 కులవృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక నయా పైసా నిధులు కేటాయించకుండానే కుల, వృత్తుల కార్పొరేషన్ల కాలపరిమితి ముగిసింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వానికి నాయకత్వం ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 62 కుల వృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంలోను, వృత్తి ఆర్థిక దారుల స్థితిగతులపై మెరుగుపరిచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న చేతి వృత్తి దారుల ప్రస్తుత ఆర్థిక స్థితిగతులపై వారి సమస్యలపై చర్చించేందుకు ఈనెల19,20 తేదీలలో మంగళగిరిలో రెండు రోజుల పాటు చేతి వృత్తి దారుల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహించడం జరుగుతుందని ఈ వర్క్ షాప్ లో చేతి వృత్తి దారుల సమస్యలపై అవగాహన కల్పించేందుకు వివిధ రంగాల చేతి వృత్తిదారుల నిపుణులు ఈ వర్క్ షాప్ లో హాజరై దిశను నిర్దేశించడం జరుగుతుందని,ఈ వర్క్ షాప్ లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి చేతి దారుల సమాఖ్య ప్రతినిధులు పాల్గొని చేతి వృత్తి దారుల సమస్యలపై చర్చించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ముందు ఉంచడానికి అవసరమైన కార్యాచరణను ఈ వర్క్ షాప్ లో రూపకల్పన చేయడం జరుగుతుందని చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు తెలియజేశారు.సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో,విజయవాడ నగరంలో అనేకమంది వృత్తి దార్ల ప్రముఖులు చేతి వృత్తి దారుల సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించి చేతివృత్తి దారుల కు అండగా నిలబడిన చరిత్ర ఈ జిల్లాకుందని,రానున్న కాలంలో చేతి వృత్తి దారుల సమస్యలపై పోరాడేందుకు ఈ సంఘం ను బలోపేతం చేసి చేతి వృత్తిదారులకు అండగా నిలబడాలని, చేతి వృత్తిదారుల సమస్యలపై సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టే ఉద్యమాలకు సిపిఐ వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో చర్చించినంతరం ఈ నెల 19, 20 తేదీల్లో మంగళగిరిలో జరిగే చేతి వృత్తి దారుల రాష్ట్రస్థాయి వర్క్ షాప్ కు ఎన్టీఆర్ జిల్లా నుండి 21 మంది హాజరుకావాలని నిర్ణయించడం జరిగింది . అనంతరం చేతి వృత్తిదారుల సమాఖ్య కార్యక్రమాలను భవిష్యత్ లో జిల్లాలో నిర్వహించేందుకు ఇప్పటివరకు సమాఖ్య జిల్లా కార్యదర్శిగా పనిచేసిన బుద్ధారపు వెంకట్రావును వివిధ భాధ్యతలు ఉన్న నేపథ్యంలో రిలీవ్ చేసి చేతి వృత్తిదారుల సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యదర్శిగా రాచాకుల శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశం లో వృత్తి సంఘాల నాయకులు.. పాల్గొన్నారు...

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో కెబిఎన్ కాలేజీ ప్రభంజనం

**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 16:(వార్తా ప్రభ ప్రతినిధి)**2026 ఫిబ్రవరిలో జరిగిన ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో తమ కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలిచినట్లు కెబిఎన్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. గురువారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేట్ ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులకు తమ కళాశాలలో డిగ్రీ మూడు సంవత్సరాలు ఉచితంగా విద్య అందించనున్నట్లు ప్రకటించారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయ్ బాబు మాట్లాడుతూ సీనియర్ సి ఎస్ ఈ గ్రూపులో 979/1000 మార్కులతో కె.జ్యోతి స్టేట్ ఫస్ట్ మార్కు , సీనియర్ ఏ అండ్ టి గ్రూపులో 983/1000 మార్కులతో వి.ఎస్తేర్ స్టేట్ ఫస్ట్ మార్కు సాధించినట్లు చెప్పారు. కెబిఎన్ షైన్ కాలేజీ ప్రిన్సిపాల్ టి.నరేంద్ర బాబు మాట్లాడుతూ సీనియర్ ఎంపీసీ విభాగంలో 470కి 466 మార్కులు -- జి.గాయత్రి, ఎం.యు. శ్రీరామ్ తేజ్ ఇద్దరు విద్యార్థులు, 470 కి 465 మార్కులు -- షేక్ రహీమ్, ఎం.హిమేష్ ఇద్దరు విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. బైపిసి గ్రూపులో 449 మార్కులు డి.అమూల్య, 444 మార్కులు షేక్ సఫియా, ఎన్. మానస గంగోత్రి సాధించినట్లు



చెప్పారు. దిగువ, మధ్య తరగతి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన విద్యార్థులు వీరందరూ అని చెప్పారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను కమిటీ ప్రెసిడెంట్ ఉసిరిక ఉమా మహేశ్వరరావు, ట్రెజరర్ ఎం.వి.కె. హరగోపాల్ సత్కరించారు.

## ప్రతి ఇంట్లో పండగలా..ప్రపంచ వారసత్వ దినోత్సవ వేడుకలు

**- సమష్టి కృషితో విజయవంతం చేద్దాం - మన ఘన వారసత్వ సంపదను భావితరాలకు అందిద్దాం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్ర పర్యాటక, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పర్యాటక ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.కలెక్టర్ లక్ష్మీశ గురువారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి రెవెన్యూ, పర్యాటకం, పోలీసు, వైద్య ఆరోగ్యం, మునిసిపల్, విద్యుత్, అగ్నిమాపక తదితర సమన్వయ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. అనంతరం కొండపల్లిలోని కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రాంతాన్ని సందర్శించారు. కొండపల్లి బొమ్మల మేళాకు చేస్తున్న



ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 18వ తేదీ ఉదయం కొండపల్లి ఖిల్లాపైకి హెరిటేజ్ ట్రెక్కింగ్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మినీ మారథాన్, సైక్లింగ్, యోగా సెషన్స్, సంప్రదాయ క్రీడలు వంటివి కూడా వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా కొండపల్లిలో కొండపల్లి బొమ్మలతో మేళా కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ఇది 18వ తేదీ మొదలు మూడు రోజుల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. వారసత్వ సంస్కృతి, ఆధునిక జెన్ జెడ్, పండగలు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై మార్చి 8న కొండపల్లి బొమ్మల పోటీ నిర్వహించడం జరిగిందని.. ఇందులోని విజేతలకు కొండపల్లి బొమ్మల మేళా కార్యక్రమం సందర్భంగా రూ. లక్ష విలువైన బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఐఎన్‌టీఏసీహెచ్) భాగస్వామ్యంతో విజయవాడ నగరంలో హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఇన్‌టాక్, రెడ్‌క్రాస్, వాసవ్య మహిళా మండలి, గాంధీ స్మారకనిధి, కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ తదితర సంస్థలు కూడా భాగస్వామ్యమవుతున్నట్లు వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ధర్నా విజయవంతం చేయాలి

**మండల శాఖ అధ్యక్షులు వల్లెపు నరేంద్ర**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 18వ తేదీన విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మండల శాఖ అధ్యక్షులు వల్లెపు నరేంద్ర.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం జోనల్ సమావేశం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి లో వల్లెపు నరేంద్ర మాట్లాడుతూ జరుగకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక విద్యారంగా జనరల్ సమస్యలను పరిష్కరించుకోవడానికి రాష్ట్ర సంఘం చేస్తున్న పోరాటంలో భాగంగా 18వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనేటట్లు సంఘ నేతలు కృషి చేయాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలల కాలం గడిచిన ఇంతవరకు 12వ పిఆర్సి కమిషనర్ను నియమించకపోవడం అయ్యారని ప్రకటించకపోవడం శోచనీయమని, విద్యారంగానికి సంబంధించి అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఉపాధ్యాయులకు విద్యే తర కార్యక్రమాల నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2004 తర్వాత నియమించబడిన ఉపాధ్యాయులకు ఓ పి ఎస్



విధానాన్ని ప్రవేశపెట్టాలని గతంలో ప్రభుత్వం అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సుందర రామారావు ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసరావు జి కొండూరు మండల శాఖ అధ్యక్షులు టి లక్ష్మణరావు ఇబ్రహీంపట్నం మండల శాఖ నాయకులు ఎన్ శ్రీనివాసరావు వై శ్రీనివాసరావు షేక్ మునీర్ భాష కే అశోక్ జిల్లా కౌన్సిలర్ పి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పెద్ది రమేష్ సేవలు అనితరసాధ్యం - పోలీసు అధికారులు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ మీనాక్షి కన్స్ట్రాక్షన్స్ అధినేత పెద్ది రమేష్ సేవలు అనితరసాధ్యమని పలువురు పోలీసు అధికారులు కొనియాడారు. వేసవిలో ప్రతిఏడాది విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 30 నుండి 40 చోట్ల రమేష్ చాలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఆయనకే సాధ్యమైన పనని వారు పెద్ది రమేష్ సేవలు మెచ్చుకొన్నారు. గురువారం సామారంగం చౌక్ లో పెద్ది రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాలివేంద్రాన్ని వెస్ట్ జోన్ శాంతి భద్రతల విభాగం ఏ సి పి దుర్గారావు లాంఛనంగా ప్రారంభించారు. అలాగే వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు రథం సెంటర్ లో పెద్ది రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాలివేంద్రాన్ని ప్రారంభించారు.అలాగే కొత్తపేట పోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మరో చాలివేంద్రాన్ని కొత్తపేట సి ఐ సిహెచ్ చిన కొండలరావు ప్రారంభించారు.ఐతే ఈ మూడు చోట్లా పోలీసు అధికారులు పెద్ది రమేష్ దాహార్తుల కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటుగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్ ఎస్ బేగ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు,నాయకురాళ్లు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ నుండి నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కమిటిలో అధికార ప్రతినిధిగా నియమితులైన ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ ని కలిసి అభినందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన కొత్త కమిటీ పార్టీని మరింత ముందుకు తీసుకొనివెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ బెవర సాయి సుధాకర్, దుర్గమల్లేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు సుకాసి సరిత, శనీశ్వర స్వామి ఆలయం చైర్మన్ గణప రాము, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మస్తాన్, మాజీ డివిజన్ అధ్యక్షులు వడ్డది రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాసరావు కి తెదేపా సీనియర్ నాయకుల శుభాకాంక్షలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా రెండవసారి. నియమితులైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు కి ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజేంద్ర కుమార్ జైన్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళిత రత్న పరిశ పోగు రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు.



**మచిలీపట్నం ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా మచిలీపట్నం మంగినపూడి బీచ్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు. తాలూకా ఎస్సై ఆధ్వర్యంలో జరిగిన ఈ డ్రైవ్‌లో ప్రతి వాహనాన్ని ఆపి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇతర పత్రాలను సమగ్రంగా పరిశీలించారు.నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. రోడ్డు భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. అలాగే, బీచ్ ప్రాంతంలో సాయంత్రం తర్వాత అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతూ కఠిన చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి ఆటో నడుపుతున్న డ్రైవర్ ను పోలీసులు ఫైన్ విధించారు. చిలకలపూడి పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు హెచ్చరించారు. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మావిగన్ పై చర్చకు సిద్దమా.. మేకపాటి విక్రమ్ రెడ్డి

## జగన్ మోహన్ రెడ్డిని విమర్శించడం కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**ఆత్మకూరు ఏప్రిల్ 16 (వార్తాప్రభ)** వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన రాజధాని మావిగన్ పై ఆత్మకూరు ఎమ్మెల్యే మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో ఎక్కడైనా చర్చించేందుకు సిద్దంగా ఉన్నాను, లేస్తే 11 సీట్లు అంటున్నారు. ఇప్పుడే ఆత్మకూరులో ఎన్నికలు పెడదాం మీరో మేము ప్రజలే చెబుతారు. ముందు ఆత్మకూరులో చేస్తానన్న అభివృద్ధి పై ముందు దృష్టి సారించి ప్రజలకు మేలు చేసేలా చూడండి అంటూ ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాట విక్రమ్ రెడ్డి సవాల్ చేశారు.మర్రిపాడు లోని పల్లవోలు తిక్కవరం గ్రామంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న సమయంలో జువ్వలదిన్నె హార్బర్ ను జగన్ మోహన్ రెడ్డి 90 శాతం పనులు పూర్తి చేయించి ప్రారంభోత్సవానికి సిద్దం చేసి మత్స్యకారుల కోసం ఏర్పాటు చేశారని అయితే కూటమి ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండానే దానిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు సిద్దమైందన్నారు.ఇలా చేస్తే స్థానిక మత్స్యకారులు హార్బర్ లో ఏం



చేయాలన్నా అక్కడి మౌళిక సదుపాయాలను వినియోగించుకో వాలన్నా ప్రైవేట్ వ్యక్తుల వద్ద అనుమతి తీసుకోవాల్సి వస్తుందని దీంతో జగన్ మోహన్ రెడ్డి ఆ హార్బర్ ను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వద్దొంటూ చెప్పారని స్థానిక మత్స్యకారులకు నష్టం కలిగేలా ఎవరు ప్రయత్నించినా రాబోయే వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఊరుకునేది లేదని స్పష్టం చేశారన్నారు.కూటమి ప్రభుత్వం వారి స్వలాభం కోసమే ఇలా ప్రైవేటీకరణ చేసుకుంటుంద న్నారు. వీటన్నింటిని పక్కన పెట్టి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మావిగన్ లో ఒక అంశాన్ని తీసుకుని జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రారని 11 సీట్లు గెలుచుకోలేరని చెబుతున్నారని అయితే ఆత్మకూరు నుండి ఇప్పుడే ఎన్నికలు నిర్వహిస్తే ఎవరు గెలుస్తారో తెలుస్తుందన్నారు.ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక రకాల మాఫియాలు ఉన్నాయని, ఇసుక మాఫియా మట్టి మాఫియా విజృంభిస్తుందని ప్రతి మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతూనే ఉందని అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రిప్పర్ ఢీకొన్న ఘటనలో ఏడు మంది చనిపోతే ఇప్పటి వరకు కారుకలైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని దోపిడికి ఇది పరాకాష్టలా నిలుస్తుందన్నారు.ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం అధికారంలోకి రాక ముందు సోమశిల జలాశయం పనులు జరగలేదంటూ ఆప్రాన్ పనులు జరగకపోతే భారీ నష్టం జరుగుతుందని చెప్పిన ఆయన అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు కూడా ఒక అంగుళం పని కూడా చేయించలేకపోయారని హైలెవల్ కెనాల్ విషయంలో కూడా ఇంతేనని ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో ఏ ఒకక్క పని కూడా ముందుకు సాగక ఎక్కడిక్కడ నిలిచిపోయి ఉన్నాయన్నారు.ముందు ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఆ తరువాత జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు చేయవచ్చునని ప్రజలు అంతా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వాళ్లే అన్నింటికి సమాధానం చెబుతారన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు ఏప్రిల్ 16 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఇటివల కుటుంబసభ్యులను కోల్పోయిన పలువురిని గురువారం పరామర్శించారు. మర్రిపాడు మండలం ఉమ్మాయపల్లికి చెందిన పుచ్చకట్ల సుధాకర్ ఇటివల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుధాకర్ అవయవదానం చేసి నలుగురికి ప్రాణదాతగా నిలిచిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.అదే విధంగా ఆత్మకూరుమున్సిపాలిటి వెంకట్రావుపల్లిలో పట్టణ వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షుడు అంద్రా సుబ్బారెడ్డి సోదరుడు ఆంద్రా మహేష్ కుమార్ మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వైఎస్సార్సీపీ టీచర్స్ యూనియన్ నాయకులు తుమ్మల గంగాధర్ రెడ్డి తల్లి గంగమ్మ ఇటివల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యలను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

## ఓవర్ లోడ్ కంకర లారీలపై పోలీసుల కొరడా

**- 17 లారీలు నిలిపివేత.. జరిమానా**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఓవర్ లోడుతో వెళ్తున్న కంకర లారీలపై ఇబ్రహీంపట్నం పోలీసులు గురువారం కొరడా ఝుళిపించారు. మండల పరిధిలోని క్రషర్ల నుంచి ఓవర్ లోడుతో, అధిక వేగంతో పట్టాలు కప్పకుండా వెళ్తున్న 17 కంకర లారీలను ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో పోలీసులు పట్టుకున్నారు. లారీ యజమానులు, డ్రైవర్లకు పనిష్మెంట్ గా మొత్తం లారీలను పోలీసులు నిలిపివేశారు. ఓవర్ లోడు, అధిక వేగం వద్దని గతంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. లారీ, క్రషర్ యజమానులు, డ్రైవర్ల తీరు మారలేదు. ఓవర్ లోడ్ అధిక వేగం వల్ల కంకర రోడ్డుపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యం చర్యలకు ఉపక్రమించారు. లారీ డ్రైవర్లను తీవ్రంగా హెచ్చరించి రూ.వెయ్యి నుంచి రూ.2 వేల వరకు జరిమానాలు విధించారు.

## ఉండాలోయ్! జీవితము

భగవంతుని కరుణతో
మదిని భయభక్తులతో
సాగాలోయ్! జీవితము
ఆధ్యాత్మిక చింతనతో
పవిత్రమైన మనసుతో
అందమైన తలపుతో
సాగాలోయ్! జీవితము
రావాలోయ్! వసంతము
వెన్నెల చల్లదనంలా
జాబిలి చక్కదనంలా
ఉండాలోయ్! జీవితము
హిమగిరి తెల్లదనంలా
పూలలో పరిమళంలా
పాలలో పోషకాల్లా
ఉండాలోయ్! జీవితము
పదిమందికి ఆదర్శము



-బాలబంధు గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## స్పెషల్ డ్రైవ్ లో భాగంగా బడిబాట పట్టిన ఉపాధ్యాయులు





**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 16( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లోని కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఐదో తరగతి కంప్లీట్ అయి ఆరో తరగతిలో జాయిన్ అయ్యే విద్యార్థుల కోసం బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలు గ్రామంలోని బంగారు కాలనీ వడ్డెరపల్లిలోని విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి కొంత మంది విద్యార్థులను పాఠశాలలోకి చేర్చుకోవడం జరిగింది.విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రతిరోజు గ్రామంలో విద్యార్థుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కొక్కిలిగడ్డ జలజ ఉపాధ్యాయులు ప్రభుదాస్ రాములు మోహన్ రావు సుమలత కరుణ అనుష కే అనూష లావణ్య పసుపులేటి శ్రీనివాస్ కమలా సి.ఆర్.పి. చిన్న గోపాల్ పాల్గొన్నారు.

## యువతకు క్రీడా సామగ్రి అందజేసిన బీఎస్ఆర్



**మండవల్లి ఏప్రిల్ 16 (వార్తా ప్రభ)** మండవల్లి మండలం పెరికెగూడెం గ్రామానికి చెందిన వాలీబాల్ యువతకు క్రీడా ప్రోత్సాహం అందింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు టిడిపి నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు (బీఎస్ఆర్) చేతుల మీదుగా యువతకు వాలీబాల్, నెట్ అందజేశారు.ఈ సందర్భంగా బీఎస్ఆర్ మాట్లాడుతూ, గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి మంచి కార్యక్రమాలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరగర్ల రాము, బోయిన సాయిరామ్, వెన్న ప్రసాద్ తదితరులు, బీఎస్ఆర్ ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఈ పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీసిటీ విద్యా సంస్థలు



**తిరుపతి : ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బుధవారం వెలువడిన సిబిఎస్ఈ 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీసిటీలోని చిన్మయా, అకార్డ్ విద్యాసంస్థలు వందశాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటాయి. చిన్మయ విద్యాలయ తన విజయ పరంపరను కొనసాగిస్తూ వరుసగా తొమ్మిదో సంవత్సరం పది పరీక్షల్లో వంద శాతం ఫలితాలను నమోదు చేసింది. మొత్తం 52 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై ఉత్తీర్ణులు కాగా, వారిలో 28 మంది డిస్టింక్షన్ సాధించినట్లు ప్రిన్సిపాల్ కె. భువనేశ్వరి తెలిపారు. విద్యార్థులు ఎస్.మిరణాల్ రాఘవ్ 469 మార్కులు, గీతేష్ 449 మార్కులు, చల్లా నిఖిల 443 మార్కులతో టాప్ స్కోరర్లుగా నిలిచారన్నారు. అకార్డ్ స్కూల్ కూడా 100% ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలను సాధించింది. మొత్తం 33 మంది ఉత్తీర్ణులు కాగా, ఇందులో 479 మార్కులతో యుక్తి శర్మ టాప్ స్కోరర్ గా, తదుపరి అత్యధికంగా నషిత రామగిరి 478, సరేషిక 461 మార్కులు సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ బృందా తెలిపారు. మంచి ఫలితాలు సాదించినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలిపారు.

## సీబీఎస్ఈ 10వ తరగతిలో 100% ఉత్తీర్ణతతో అమర రాజా విద్యాలయం ఘన విజయం







**తిరుపతి : ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రేణిగుంట మండలం, కరకంబాడిలోని అమర రాజా విద్యాలయం 2026 ఏప్రిల్ 15న ప్రకటించిన సీబీఎస్ఈ 10వ తరగతి బోర్డు ఫలితాల్లో విశేష ప్రతిభను ప్రదర్శించి 100% ఉత్తీర్ణతను నమోదు చేసి మరో సారి తన విద్యా ప్రమాణాలను చాటుకుంది. విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల సమర్థవంతమైన విద్యా విధానం ఈ విజయానికి కీలక పాత్ర పోషించాయి. ఈ ఫలితాలు పాఠశాల నిరంతర నాణ్యమైన విద్యకు నిదర్శనంగా నిలి చాయి .మొదటి స్థానం:జి. వెర్నిక -- 474, రెండవ స్థానం:ఆర్. వర్షన్ నాయుడు -- 468, మూడవ స్థానం (సమాన మార్కులతో):టి. జ్ఞానశ్రీ -- 466, సి. దిల్లి శ్రీనివాస్ -- 466, నాలుగవ స్థానం:సి. లితీష్ -- 464, ఐదవ స్థానం: జి. హేషిత -- 460 మార్కులు సాధించి ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా అమర రాజా ఫౌండర్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు, రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవప్రియ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినం దిస్తూ, వారు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాం క్షించారు. తల్లిదం డ్రులు కూడా తమ పిల్లల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

## సమస్యకు వెంటనే స్పందించిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి

- ఆర్థిక కారణాలతో చిన్నారుల విద్య ఆగిపోకుండా కొనసాగేలా అధికారులకు ఆదేశాలు
- కలెక్టర్ ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన అధికారులు చర్యలు, పిల్లల విద్యకు అంతరాయం కలగకుండా వెంటనే ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం



**ఏలూరు, ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగిరిపల్లి లో మధ్యతరగతి కుటుంబంలో ఆర్థిక కారణాలతో విద్యను మధ్యలోనే నిలిపివేసిన ఇద్దరి బాలికలకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, వారికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్ (టెక్స్ట్, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, బూట్లు, సాక్సులు) అందించి ఆ పిల్లల విద్యలో మధ్యలో ఆగిపోకుండా సాగిపోయేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. అగిరిపల్లి గ్రామంలోని మధ్యతరగతికి చెందిన రామకోటేశ్వరరావు తన ఇద్దరు కూతుళ్లను స్థానిక ప్రైవేట్ పాఠశాలలో 2, 5 తరగతులలో చేర్పించారు. ఫీజులు భారం భరించలేక తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సదరు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాన్ని తన పిల్ల టి.సి. లను ఇవ్వలవలసిందిగా కోరగా, ఫీజు బకాయి లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంత డబ్బుచెల్లించలేక తన పిల్లలను చదువు మాన్పించారు. ఈ విషయంను మీడియా ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సదరు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లి రామకోటేశ్వరరావు ఇద్దరు పిల్లల టి.సి. లు తీసుకుని, అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2, 5 తరగతులలో ప్రవేశం కల్పించారు. తెలుసుకున్న వారికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్ (టెక్స్ట్, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, బూట్లు, సాక్సులు) అందించి చదువు కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. తన పిల్లల విద్యకు ఆటంకం కలగకుండా తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కి రామకోటేశ్వరరావు తన కృతజ్ఞతలు తెలియజేసారు.

## అనారోగ్యంతో ఉన్న కార్యకర్తను పరామర్శించిన పేర్ని కృష్ణమూర్తి (కిట్టు).



**మచిలీపట్నం ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైఎస్ఆర్సిపి పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) వైసిపి కార్యకర్తను గురువారం పరామర్శించారు. మచిలీపట్నం రూరల్ తాళ్లపాలెం పంచాయతీ గిరిపురం గ్రామంకు చెందిన కార్యకర్త ఇంటికి స్వయంగా వెళ్లి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఇటీవల కాలంలో గిరిపురం గ్రామానికి చెందిన ఓ కార్యకర్త అనారోగ్యానికి గురయ్యారు. పేర్ని కిట్టు చొరవతో ఆ కార్యకర్తకు వైద్యులు వైద్యం అందించటంతో ఆరోగ్యం కుదుటపడింది . అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని కోలుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్సిపి కార్యకర్త ఇంటి వద్ద పరామర్శించి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆ కార్యకర్తకు ధైర్యం చెప్పి వైఎస్ఆర్సిపి పార్టీ కుటుంబం ఆయన కు అండగా ఉందని అభయమించారు. వైసీపీ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) స్వయంగా ఇంటికి వచ్చి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నందుకు, కార్యకర్త, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ లో ఉత్తమ ఫలితాలు సాధించిన పద్మావతి కళాశాల విద్యార్థిని.



**మచిలీపట్నం ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలోని ప్రముఖ మహిళా విద్యాసంస్థ పద్మావతి మహిళా హిందూ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో తన ప్రత్యేకతను చాటు కుంది. ఇంటర్మీడియట్ వొకేషనల్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (ఎం.ఎల్.టి) విభాగంలో విద్యార్థినులు అద్భుత మార్కులు సాధించారు. ఈ విద్యా సంవత్సరం విడుదలైన ఫలితాల్లో సోడా బత్తిన హనీ గీతిక తో పాటు మరో విద్యార్థిని అసాధారణ ప్రతిభను కనబరిచారు. మొత్తం 500 మార్కులకు గాను 470 మార్కులు సాధించి కళాశాల స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. వొకేషనల్ కోర్సుల్లో ఇంతటి భారీ మార్కులు సాధించడం పట్ల అధ్యాపక బృందం హర్షం చేశారు. నిరంతర కృషి, క్రమశిక్షణే ఈ విజయానికి ప్రధాన కారణమని కళాశాల యాజమాన్యం పేర్కొంది. మహిళా విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ కళాశాల, వొకేషనల్ కోర్సుల్లో నాణ్యమైన శిక్షణ అందించడం వల్లే ఇటువంటి ఫలితాలు సాధ్యమయ్యాయని తల్లిదండ్రులు కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## సంగమేశ్వర ఆలయంలో చివరి రోజు ఏకాంత సేవ



**సంగం ఏప్రిల్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగంలోని ప్రసిద్ధ సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి.చివరి రోజు ఏకాంత సేవను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఉభయకర్తలుగా ఆర్యవైశ్యులు వ్యవహరించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ సేవలు పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి.

## కొండపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టనున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.కొండపల్లి మున్సిపాలిటీలో రెండు ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న విషయాన్ని ఆయన ఇటీవల గుర్తించారు. దీనిపై విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో కొండపల్లి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అమృత్ 2.0 భాగంగా కొండపల్లి మున్సిపాలిటీలో ఇంటింటికి నీటి కుళాయి పథకాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను గుర్తించి రెండు పైపులైన్లను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఎక్కడ తాగునీటి కొరత లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులను గురించి చర్చించారు. ఈ సమావేశంలో కొండపల్లి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ సోమ్లా నాయక్ కు ఘన సన్మానం



సంగం ఏప్రిల్ 16(వార్తాప్రభ ప్రతినిధి) సంగం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది బదిలీపై వెళు న్న బి సోమ్లా నాయక్‌కు ఘన సన్మానం నిర్వహించారు.నూతన ఇంచార్జ్ తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు కార్యాలయ సిబ్బంది కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది సోమ్లా నాయక్ చేత కేక్ కట్ చేయించి ఆనందం పంచుకున్నారు. తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో ఆయన చేసిన సేవలను సిబ్బంది గుర్తుచేసుకుని అభినందించారు

# హనుమాన్ భక్త శోభాయాత్రకు బందోబస్తు ఏర్పాట్లపై వినతి



సంగం ఏప్రిల్ 16(వార్తాప్రభ ప్రతినిధి) సంగం లో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న హనుమాన్ భక్త శోభాయాత్రను శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరుతూ శోభాయాత్ర కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరికీ సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు శోభాయాత్ర నిరాటంకంగా కొనసాగేందుకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందించాలని కోరారు.

# జగ్గయ్యపేట నేతలకు టిడిపిలో అగ్రస్థానం

**స్వీట్లు పంచి పండగ చేసుకున్న టిడిపి శ్రేణులు.**





పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 16( వార్త ప్రభ ) జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడుగా నియమించినందుకు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా తొండపు దశరథ జనార్ధన్ ను మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఆచంట సునీత నియామకం పట్ల పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ సెంటర్ నందు కూరగాయల మార్కెట్ లో వివిధ వ్యాపార షాపుల వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచిన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ కంభం చిరంజీవి గుగులోతు రమేష్ బాడిశ మేరయ్య,దొడ్ల కొండ చేని కొండబాబు నాగమణి పెనుగొండ రామారావు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రం -9 నందు పోషణ పక్వాడా కార్యక్రమం

పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 16( వార్త ప్రభ ) ఎన్టీఆర్ జిల్లా, చిల్లకల్లు ప్రాజెక్ట్ ఐసీడియస్, సీడీపీఓ బి . సత్య వాణి ఆదేశాలు మేరకు గురువారం పెనుగంచిప్రోలు లోని అంగన్వాడీ,కేంద్రం -9 నందు పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరుదన్యాలు అరికెలు, రాగులు, కోరలు, సజ్జలు, జొన్నలు మొదలగు చిరుదన్యాలు తీసుకోవాలని వాటి ప్రాముఖ్యతను గురించి గర్భవతులకు, బాలుంతలకు, వివరించటం జరిగింది. ఈ కార్యక్రమం లో గర్భవతులు, బాలింతలు, లబ్ధిదారులు అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం లు హెల్పర్స్ పాల్గొన్నారు...



# కుమార్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థి అద్భుత ప్రతిభ

**500 మార్కులకు గాను 491 మార్కులు కైవసం**



**నూజివీడు:** ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి) సీబీఎస్ఈ ఫలితాల్లో నూజివీడు కుమార్ సీబీఎస్ఈ పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థి ఎ యశస్వి అసాధారణ ప్రతిభ కనబరిచారు. మొత్తం 500 మార్కులకు గాను 491 మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారు.ఈ అద్భుత విజయంపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. యశస్వి క్రమశిక్షణ, నిరంతర కృషి, చదువుపై ఉన్న శ్రద్ధే ఈ స్థాయి మార్కులు రావడానికి కారణమని వారు పేర్కొన్నారు. "తన ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు యశస్వి ధన్యవాదాలు తెలిపారు. క్రమం తప్పకుండా చదవడం వల్లే ఈ ఫలితాన్ని సాధించగలిగాను" అని యశస్వి సంతోషాన్ని పంచుకున్నారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు యశస్విని ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# మీ ఇంటి నుంచే ఇంటి వివరాలు నమోదు చేయండి

**- స్వీయ గణన ప్రక్రియలో భాగస్వాములుకండి - అందుబాటులో https://se.census.gov.in పోర్టల్ - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**



**విజయవాడ,** ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)దేశంలో మొట్టమొదటి డిజిటల్ జన గణన తొలిదశలో భాగంగా ప్రారంభమైన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్ – ఎస్ఈ)లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ ఇంటి నుంచే సమాచారాన్ని నమోదు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కోరారు.ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు స్వీయ గణన జరగనున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్‌ను ప్రారంభించారు. ఈ స్టాల్ ద్వారా ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై అవగాహన కల్పించనున్నారు. కచ్చితమైన డేటాతో పాటు కీలకమైన జనగణనలో విస్తృత ప్రజాభాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సౌకర్యాన్ని కల్పించినట్లు వివరించారు. ఫ్టిజూం://ఒవ.ఎవఅంబం.స్రశీజ.అఅ పోర్టల్ ద్వారా ప్రజలు తమ వివరాలను పొందుపరుచుకోవచ్చన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ వల్ల సమయం ఆదా అవడంతో పాటు కచ్చితమైన డేటా పొందేందుకు వీలుంటుందన్నారు. 34 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిన అనంతరం ప్రివ్యూ చేసుకొని, ఫైనల్‌గా సబ్‌మిట్ చేయాలన్నారు. ఆ సమయంలో హెచ్ అక్షరంతో మొదలయ్యే 11 అంకెల విశిష్ట సంఖ్య (ఎస్ఈ ఐడీ) జనరేట్ అవుతుందని.. భవిష్యత్తులో గణాంక సిబ్బంది (ఎన్యూమరేటర్) వచ్చినప్పుడు ఎస్ఈ ఐడీని వారికి చూపించడం ద్వారా డేటా ధ్రువీకరణ పూర్తవుతుందని తెలిపారు. అదే విధంగా ఈ నెల 30 వరకు 15 రోజుల అవుట్‌రీచ్ క్యాంపయిన్‌లో భాగంగా ఒక్కోరోజు ఒక్కో వర్గం లక్ష్యంగా స్వీయ గణనపై ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. స్వీయ గణనలో ప్రజలందరూ పాల్గొని జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జేసీ ఇలక్కియ కోరారు.సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో టీవీ సతీష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి, మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.వెంకట రామయ్య, సీపీవో వై.శ్రీలత, సెన్సస్ మాస్టర్ ట్రైనర్ డా. కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కారమే పిల్లలకు నిజమైన భాగ్యం...



**గుడ్లవల్లేరు:** ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆస్తి అంతస్తుల కంటే...తల్లిదండ్రులు పిల్లలకు నేర్పే సంస్కారమే నిజమైన భాగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అబ్దుల్ నసీరున్నీసా అన్నారు. పోషన్ పక్వాడా కార్యక్రమాల్లో భాగంగా గురువారం కుటుంబంలో తండ్రి భాగస్వామ్యం గురించి గుడ్లవల్లేరు -- 7, చంద్రాల, కౌతవరంలోని ఎనిమిది అంగన్వాడీ కేంద్రాలలో తండ్రి యొక్క భాగ్యస్వామ్యం గురించి వివరించడమైనది. తండ్రి అంటే సంపాదించడమే కాదు జీవితంలో తండ్రి పాత్ర చాలా కీలకమని వివరించారు. తండ్రి ఎలా ప్రవర్తిస్తున్నాడో అదే పిల్లలు కూడా నేర్చుకుంటారన్నారు. క్రమశిక్షణ మీదే పిల్లల జీవితాలు నిలబడతాయన్నారు. రోజుకు 10నిమిషాలైనా కూర్చొని పిల్లలతో మాట్లాడాలని వారి కల గురించి అడిగి ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. మనం నేర్పిన విలువలే పిల్లల జీవితాలు నిలబడతాయని సూపర్‌వైజర్ నసీరున్నిసా కేంద్రాల్లో అవగాహన కలిగించారు

# స్వచ్ఛమైన మంచినీటిని అందించటమే లక్ష్యం...



గుడ్లవల్లేరు: ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించటమే లక్ష్యమని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అన్నారు. మండలంలోని వేమవరంలో పర్యటించిన ఆయన జాతీయ ఉపాధి హామి పనులను పరిశీలించి, కూలీల హాజరు యాప్ ద్వారా నమోదు సక్రమంగా జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. అలాగే గ్రామంలోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను సందర్శించి వాటి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, చెత్త వర్గీకరణ మరియు శుభ్రత నిర్వహణపై సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్



**గిద్దలూరు,** ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)గిద్దలూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జంగాల బాలయ్య తన తల్లిదండ్రులైన జంగాల గురవయ్య మరియు సుబ్బమ్మ ల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ చలివేంద్రాన్ని గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఒబిలిబోయిన వెంకటయ్య యాదవ్,రాష్ట్ర యాదవ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య పాల్గొన్నారు. బాలయ్య మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చుటకు తన వంతు సామాజిక సేవ చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం వేసవి కాలమంతా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల శ్రీనివాసులు, నంద్యాల పీరయ్య, నారాయణమ్మ, యశ్వంత్ యాదవ్, బాలదీక్షిత్ యాదవ్, రాజ్యలక్ష్మి, కడిదం. శ్రీనివాసులు,ఉమా మహేశ్వర రావు, విశ్వరూపం, శేఖర్, రమణ తదితరులు పాల్గొని జంగాల బాలయ్య ను అభినందించారు

# శ్రీ జ్ఞానసాయికి ప్రత్యేక పూజలు



గుడ్లవల్లేరు: ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో స్వామివారికి గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో సాయికి వేకువజామునే వేద పండితులు విశేషాభిషేకాలను నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అంగలూరు శ్రీ షిరిడీ సాయి సేవాసంఘ ఆధ్వర్యాన సాయి భక్తులు స్వామివారి గీతాలాపనలు చేశారు. సాయిని దర్శించుకున్న భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో మందిర నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, శ్రీవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని లాజ్మిన్‌కు అభినందనల వెల్లువ



గుడ్లవల్లేరు: ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)మండలంలోని అంగలూరు గవర్నమెంట్ బాలికల హైస్కూల్ ప్లస్‌లో షేక్ లాజ్మిన్ సీఈసీ ఫస్టియర్‌లో 489/500మార్కులు సాధించేసరికి ఆమెకు గురువారం అభినందనలు వెల్లువెత్తాయి. లాజ్మిన్‌కు హైస్కూల్ హెచ్‌ఎమ్ జి.జగన్‌మోహన్‌రావు, ఇన్‌చార్జి హెచ్‌ఎమ్ జె.జయశ్రీ, అధ్యాపకులు కె.శ్రీనివాస్, రమేష్‌రాజు, అరుణ అభినందనలు తెలిపారు.

# ఐక్యత కోసం హిందూ సమ్మేళనం

**అదిలాబాద్ ఏప్రిల్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి).**హిందువుల ఐక్యత కోసం పట్టణంలో పలు హిందూ సమ్మేళనాలు ఈనెల 23న ఆదిలాబాద్ లోని వినాయక్ చౌక్ సరస్వతీ శిశు మందిర్ లో హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయగలరని నిర్వాహకులు కోరారు. హిందువులందరినీ ఏకతాటిపైకి తెచ్చి లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి ని కలిసి కార్యక్రమానికి ఆహ్వానించి, కరపత్రాన్ని అందజేశారు.నిర్వాహకులు ఆహ్వానించారు .ముఖ్యఅతిథిగా కామారెడ్డి గుడిమెడ్ లోని మహాదేవ్ ధర్మపీఠం సద్గురు మహాదేవ్ స్వామీజీ,ప్రధాన వక్తగా దక్షిణ మధ్య క్షేత్ర ధర్మజాదరణ ప్రముఖ అమర లింగన్న హాజరుకానున్నారు.

# క్రీడలు సాధారణం...ప్రతిభ అసాధారణం-నర్సింగ్ యాదవ్.



**కూకట్ పల్లి, ఏప్రిల్ 16(వారా ప్రభ):**కూకట్‌పల్లి పరిధిలోని జేఎన్టీయూ సమీపంలోని అడ్డ గుట్ట సొసైటీలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొంది ంచేందుకు విల్సన్ ఆధ్వర్యంలో 9 కే స్పోర్ట్స్ క్లబ్ ను ప్రారంభించారు. యువత క్రీడారంగంలో తమ ప్రతిభను చాటుకునేలా మరిన్ని అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ క్లబ్‌ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్విన్ కాలనీ కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ హాజరై క్లబ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యువత శారీరకంగా దృఢంగా ఉండటానికి, క్రమశిక్షణ పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి స్పోర్ట్స్ క్లబ్‌లు యువతలో ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ, క్రీడల ద్వారా యువతను మంచి మార్గంలో నడిపించడంతో పాటు, వారికి అవసరమైన శిక్షణ మరియు ప్రోత్సాహం అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, క్రీడాభిమానులు మరియు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (వార్తాప్రభ):**సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ మేరకు జయంతి వాల్ పోస్టర్‌ను గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గంగను భువికి తీసుకువచ్చిన మహర్షి భగీరథుడు సర్వజీవులకు ప్రాణాధారమైన నీటి ప్రాముఖ్యతను తెలియజేశారని పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నెల 23న నిర్వహించే ప్రధాన ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముత్యాల హరికిషన్ సగర,గౌరక్క సత్యం సగర, మోడల ఆంజనేయులు సగర, మోడల రవి సగర,ఎర్రంశెట్టి సీతారాం సగర,దిండి చెన్నయ్య సగర, దిండి తిరుపతయ్య సగర,సాయిబాబా సగర తదితరులు పాల్గొన్నారు.

# మిరియాల ప్రీతమ్ సేవలు అభినందనీయం.

**-కాలనీవాసుల అభినందనలు**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (వార్తాప్రభ):** దీప్తిశ్రీ నగర్ కాలనీ పార్క్‌లో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మిరియాల ప్రీతమ్ వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు .వేసవి కాలంలో కాలనీ వాసులకు శుద్ధమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.కాలనీ అధ్యక్షుడు సీతారామయ్య చేతుల మీదుగా వాటర్ కూలర్‌ను ప్రారంభిం చారు.ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త మిరియాల రాఘవరావు కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.మిరియాల ప్రీతమ్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, పెద్దలు సహా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్‌లో మెరిసిన ఉషశ్రీ - 949 మార్కులతో ప్రతిభ చాటింది.



**కైకలూరు ఏప్రిల్ 16 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం రాచపట్నం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ కుమార్తె ఉషశ్రీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. కైకలూరు విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించిన ఆమె, విడుదలైన ఫలితాల్లో మొత్తం 1000 మార్కులకు గాను 949 మార్కులు సాధించి ప్రతిభను చాటుకుంది.హాల్ టికెట్ నంబర్: 2611226411ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ, తన విజయానికి కారణమైన కళాశాల కారస్పాండెంట్ జి. రంగారావు గారికి, అలాగే అధ్యాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది.ఉషశ్రీ సాధించిన ఈ ఘనతపై స్థానిక ప్రముఖులు, బంధువులు, గ్రామస్తులు ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# మైలవరం ఆర్ ఎస్ కె లో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ





**మైలవరం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కమ్యునిటీ మానేజ్డ్ నాచురల్ ఫార్మింగ్(ఉరా జచీఫ్)పథకంలో భాగంగా రైతుసాధికారసంస్థ వారి ఆద్వర్యంలోమైలవరం పట్టణంలోని ఆర్ ఎస్ కె నందు మండలస్థాయిలో ఐ సీ ఆర్ పి మరియు ఆర్ ఎస్ కె సిబ్బందికి రెండురోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.మాధవీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాళీగా ఉన్న వర్షాలు పడే ముందే ప్రతిపోలంలో ప్రీమాన్ సూన్ డ్రై సోయింగ్ ద్వారా రైతులతో పచ్చిరొట్ట విత్తనాలు చల్లించి భూమిమీద ఎల్లప్పుడూ పంట ఉండేలా చూడాలని సూచించారు.ఏపి సిఎన్ఎఫ్ సిబ్బంది అందరూ ఆర్ ఎస్ కె సిబ్బందితో కలసి భూమి లోని సేంద్రియ కర్బనం పెంచేలా చేసి తద్వారా ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. డీ ఆర్ సీ ఏడిఏ పి.మోనీష ప్రతి ఆర్ ఎస్ కె కు సంబంధించిన ప్రణాళికను రూపొందించి రైతులకు కావలసిన పిఎండిఎస్ విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.మైలవరం ఏడిఏ యం.శ్రీనివాసరావు విత్తనాలను నేరుగా కాకుండా మట్టి మరియు బూడిద కోటింగ్ లో కలిపి ద్రవ జీవామృతం జల్లి విత్తినట్టైతే వర్షం పడటం ఆలస్యమైనా విత్తన మొలకశాతం తగ్గకుండా వుంటుందని తెలిపారు. ఆ పద్ధతిని ఏపి సీఎన్ఎఫ్ మండల స్థాయి ట్రైనర్ జె.శాతకుమారి తో కలిపి చేసిచూపించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, ఏఈవో, విఏఏ లు, వి హెచ్ ఏ లు,ఐ సీ ఆర్ పి లు పాల్గొన్నారు.

# జన గణన దేశ భవిష్యత్తుకు పునాది : ఎమ్మెల్యే రాము



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** జన గణన దేశ భవిష్యత్తుకు పునాదని, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, అభివృద్ధి ప్రణాళికలకు ఎంతో కీలకమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక రాజేంద్ర నగర్ లోని స్వగృహంలో పురపాలక సంఘ పరిధిలో జనగణనను ఎమ్మెల్యే రాము గురువారం ప్రారంభించారు. ముందుగా కమిషనర్ సింహాద్రి మనోహర్ తో కలిసి సెన్సెక్స్ లోగో ఆవిష్కరించిన ఎమ్మెల్యే తొలి విడత నమోదులో భాగంగా ప్రభుత్వ పోర్టల్లో స్వయంగా గృహ జాబితా, వసతులు, తన కుటుంబ వివరాలు నమోదు చేశారు. ఈనెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు తొలి విడతగా ఇళ్ల జాబితా, వసతుల స్వీయ గణన జరుగుతుందని కమిషనర్ మనోహర్ తెలిపారు. మే 1 నుండి 30 వరకు రెండో విడతలో ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయి గణన జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ జనగణనలో గుడివాడ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండో విడతలో జన గణన ఎన్యుమరేటర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. మనందరం ఇచ్చే సమాచారం వల్లే రేపు రోడ్లు, స్కూళ్లు, హాస్పిటల్స్, సంక్షేమ పథకాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు మన చెంతక చేరుతాయని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణ -ఏడిఎఫ్ఓ జె. ఆంజనేయులు





**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** అవగాహనతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి (ఏడిఎఫ్ఓ) జె. ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రములో అగ్నిమాపక వారోత్సవాలు మూడవ రోజు సందర్భముగా పట్టణములో వేద అపార్ట్మెంట్, బైపాస్ రోడ్డు, గుడివాడ పట్టణం నందు అగ్నిప్రమాదాలు వాటిని నియంత్రించే పద్ధతులపై ప్రత్యక్ష ప్రయోగము ద్వారా తెలియజేసి అపార్ట్ మెంట్ వాసులకు, లింగవరం గ్రామ సచివాలయ సిబ్బంది మరియు నివాస గృహ వాసులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు కరపత్రములు అందజేశారు. అగ్ని ప్రమాదములు జరిగినపుడు అగ్నిప్రమాద కారకము గుర్తించి దానిపై తగిన నివారణ చర్యలు, గ్యాస్ సిలెండర్ వాడకము గూర్చి వాటి వల్ల వచ్చే ప్రమాదములు గురించి పూర్తి అవగాహన కలుగజేశారు. విశ్వభారతి విద్యాసంస్థల విధ్యార్ధి, విధ్యార్ధినులు గుడివాడ అగ్నిమాపక కేంద్రములో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరములు ప్రదర్శనశాలను సందర్శించి అగ్నిప్రమాదంలో ఉపయోగించే వివిధ రకముల పరికరములను ప్రదర్శనను, స్కూల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.

# మాజీ డిప్యూటీ మేయర్ సత్యం కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**విజయవాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, విజయవాడ నగర మాజీ డిప్యూటీ మేయర్ వెంకట సత్యనారాయణ జన్మదినం సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింకా నారాయణరావు యాదవ్, జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, యూత్ అద్యక్షులు ఆలా అనంతరామయ్య యాదవ్, పల్నాడు జిల్లా యూత్ అధ్యక్షుడు జక్కుల కృష్ణ యాదవ్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# వాసవి క్లబ్ గుడివాడ మొదటి జత నేత్రాల సేకరణ



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** వృద్ధాప్యంతో చనిపోయిన ఓ మహిళ నేత్రదానం చేసి తన మరణానంతరం మరో వ్యక్తికి ఈ లోకాన్ని చూసే మహత్తర అవకాశాన్ని కల్పించారు. ఆమె కోరిక మేరకు వాసవి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో సేకరించామని మునగా శరత్ కుమార్ తెలియజేశారు. వాసవి క్లబ్ జోన్ చైర్ పర్సన్ టంగుటూరు సుధాకర్ వారి అత్తగారైన గార్లపాటి గృహలక్ష్మి వృద్ధాప్యంతో మృతిచెందగా నేత్రదానంపై అవగాహన కలిగిన సుధాకర్, నేత్రదాన ప్రోత్సహాకులు గాదె మోహన్‌బాబుకి తెలియజేయగా.. వారు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ హరీష్ ద్వారా కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో గాదం శెట్టి ఫణి కుమార్, చలువాది మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ పాల్స్, అనాధీన భూముల సమస్య పరిష్కరించండి



**కోడూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** కోడూరు అవుట్ పాల్స్ స్లూయిజ్ సమస్యను పరిష్కరించాలని, అనాధీన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రైతులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ పాలకాయ తిప్ప పర్యటన ముగించుకొని తిరిగి వెళుతున్న క్రమంలో కోడూరు అవుట్ పాల్స్ వద్ద రైతులు జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందించారు. స్వచ్ఛందంగా రైతులు చేపట్టిన అవుట్ పాల్స్ మరమ్మత్తు పనులును కలెక్టర్ కి చూపించారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ అవుట్ పాల్స్ సమస్య పరిష్కరించేందుకు నిధులు మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపించామని, షరతులు గల పట్టా భూముల సమస్యకు త్వరలో విముక్తి కలుగుతుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కంచర్లపల్లి సుధాకర్, ఉల్లి శేషగిరిరావు, మాలింపాటి రాంబాబు, ఉల్లి చిరంజీవి, ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, నీటి సంఘ అధ్యక్షులు ఇంజినేని శివాజీ పాల్గొన్నారు.

# సమాజ సేవలే వాకర్స్ క్లబ్ ధ్యేయం



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** సమాజ సేవల్లో భాగస్వామ్యం కావడమే వాకర్స్ క్లబ్ ధ్యేయం అని కృష్ణాజిల్లా గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక కోర్టు రామాలయం దగ్గర గల సిఐటియు ఆఫీసు వేదికగా దివ్య వాకర్స్ క్లబ్ (వాకర్స్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ) గుడివాడ 2026 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అధ్యక్షురాలు గా ఎ లక్ష్మి కుమారి, సెక్రటరీ గా ఎ. దివ్య శ్రీ, ట్రజరర్ గా ఎస్. విజయశాంతి లు ప్రమాణ స్వీకారం గావించారు. ఈ కార్యక్రమం కృష్ణా జిల్లా గవర్నర్ ఎల్ వి రావు, జిల్లా సెక్రటరీ అర్జా ప్రసాద్, జిల్లా ట్రజరర్ ఎం. శివ రామకృష్ణ, జాలి వాకర్ ఎం. వెంకటేశ్వరావు, డిప్యూటీ గవర్నర్ ఎం. దీవెన, ప్రతిమ, ఉష, పద్మావతి లక్ష్మి, పద్మజ మరియు కార్యవర్గ సభ్యులు హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

# 66 ప్లస్ వయసులో మాయం కానున్న పి ఎస్ వి బిల్డింగ్



**విస్సన్నపేట,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** 1960 దశకం నుండి విసన్నపేట చాట్రాయి రెడ్డిగూడెం ఏ కొండూరు మండలంలో కొంత భాగం ప్రజానీకానికి పంచాయతీ సమితి విస్సన్నపేట (పిఎస్ వి ) భవన సముదాయంగా సుదీర్ఘకాలంగా సేవలందించిన నేటి మండల ప్రజాపరిషత్ కార్యాలయం అతి త్వరలో అధికారికంగా కూల్చివేయబడటం జరుగుతుంది. 19 60 సంవత్సర సమయంలో ప్రస్తుత ఏలూరు జిల్లా చాట్రాయి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన వేగి వెంకట సుబ్బారావు, వేగి పిచ్చయ్య అనే కాంట్రాక్టర్లు ఈ భవనాన్ని నిర్మించేందుకు ఆనాటి సమితి అధ్యక్షులు ఐబి వెంకటరావు ఆదేశాలతో గానుగ సున్నంతో కట్టడాలు జరిపినట్టుగా ఆనాటి యువత నేటి పెన్షన్ దారులు తెలియజేస్తున్నారు. నాడు వీధి దీపాలు ఉండేవి కాదని విద్యుత్ సౌకర్యం అతి కొంత ప్రాంతమే ఉండేదని వీధిలైట్లు సౌకర్యం రాకపోవడంతో నాలుగు బజార్ల కూడలిలో గుంజలు బాతి నూనె దీపాలు వెలిగించే వారని సినిమా టిక్కెట్లు నేల 45 పైసలు ఉండేదని టూరింగ్ హాలు నందు ఇసుక పోసి ఉంచేవారని 45 పైసలు తో టిక్కెట్టు కొన్న ప్రేక్షకుడు అక్కడ ఉన్న ఇసుక దిబ్బగా పోగు చేసుకుని సినిమా చూడటం జరిగేదని ఆనాటి విషయాలను కొందరు గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ఆనాటి పరిస్థితులలో విశ్రాంతిభవనంగా ఊరికి చివర ఈ ఒక్క బంగ్లానే ఉండేదని అమావాస్య చీకటి రోజులలో ఈ వైపుకు ఎవరు వచ్చేవారు కాదని అరకొరగా బొగ్గు బస్సు సర్వీసులు ఉండవని కొందరు సంపన్నులకు ఎడ్లబండ్ల సవారీలు ఉండవని మరికొన్ని కథలు కథలుగా చెప్పారు. 1981 ముందు సర్పంచుల ద్వారా సమితి ప్రెసిడెంట్లను ఎన్నుకునేవారని తర్వాత కాలంలో టిడిపి పరిపాలన(1983)తో 1987 సంవత్సరం నుండి మండల ప్రజా పరిషత్తులు ప్రారంభం కావటం మండలాలు ఏర్పడటం జరిగిందని నాటి సమితి కాలంలో ఎక్కువ కాలం దివంగత గడ్డం సత్యనారాయణ రెడ్డి సమితి అధ్యక్షుడిగా సేవలందిస్తూ తొలి మండల అధ్యక్షుడుగా కూడా ఆయనే ఎన్నిక కావడం ఒక చరిత్రగా చెప్పుకోవచ్చని సర్వత్రా అంటున్నారు. గడ్డం సత్యనారాయణ రెడ్డి విస్సన్నపేట రెడ్డిగూడెం మండలాలలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి విశేష సేవలు అందించారని ఆనాటి పార్టీ శ్రేణులు తెలియజేస్తున్నారు. టిడిపి తొలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా మాగంటి కృష్ణమోహన్ సేవలందించారని, టిడిపి పార్టీకి చెందిన వారిలో మలివిడత ముత్తంశెట్టి వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత భూక్యా రాణి (ఎస్టీ మహిళ రిజర్వేషన్ ) ఓసి రిజర్వేషన్ పుట్రెల సెగ్మెంట్ నందు వైసిపి సీనియర్ నాయకులు ప్రస్తుత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఆశీస్సులతో నాడు ఎంపీటీసీగా గెలుపొంది ఎంపీపీగా సేవలు అందించడంతో పాటు ప్రస్తుత ఐదు సంవత్సరాలలో ఎస్సీ జనరల్ ఎంపీపీ రిజర్వేషన్ కాగ ఆనాడు వైసిపి పెద్దల ఆశీస్సులతో ఎంపీటీసీగా గెలిచిన పిల్లి మెర్సీ వనజాక్షికి ఎంపీపీ సింహాసన పగ్గాలు అప్ప చెప్పడం జరిగింది. ఆమె రాజీనామా అనంతరం ప్రస్తుతం గద్దల మల్లయ్య ఎంపీపీగా సేవలందిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన పి ఎస్ వి కార్యాలయ సముదాయం నాడు కాంగ్రెస్ పార్టీలో సేవలందించిన మల్లయ్య ప్రస్తుత వైసీపీ పార్టీలో ఎంపీటీసీగా గెలిచి ప్రస్తుత ఎంపీపీ అయిన ఆయన పదవీకాలంలో పాత భవనం తొలగింపకు నూతన భవన నిర్మాణ సముదాయాలకు ఆదేశాలు రావడం కోస మెరుపుగా చెప్పుకోవచ్చు అని పలు చోట్ల వినిపిస్తుంది.

# 'పోషణ పక్వాడ'తో ఆరోగ్యకర భవిష్యత్తు

- 8వ వార్డు అంగన్‌వాడీ పోషణ పక్వాడ కార్యక్రమం



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** స్థానిక 8వ వార్డు అంగన్‌వాడీ ఆధ్వార్యన ఏప్రిల్ 9 నుండి 23వ తేదీ వరకు నిర్వహించనున్న పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం పురుషుల భాగస్వామ్యం, తండ్రుల మీటింగ్ కుటుంబ పోషణలో వారి పాత్రపై చర్చ ప్రోత్సాహక కార్యక్రమం మరియు వంటలు నిర్వహించడం జరిగింది. అలాగే పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలు గురించి వివరించారు. పై కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు టి.దుర్గాకుమారి, జి.రాజ్యలక్ష్మి, ఎండి నగీనా, విజయలక్ష్మి, ఎలిజిబెత్ మరియు ఏరియాలలోని లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థుల దాతృత్వం



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల ఆవరణలో మజ్జిగ చలివేంద్రం ను ఏర్పాటు చేసి పాదచారులకు, వాహన దారులకు మజ్జిగను అందచేసి వారి మన్ననలు పొందినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు మాట్లాడుతూ సమాజ సేవలో యువత పాత్ర అత్యంత కీలకమైనది. నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు, మరియు సమాజ అభివృద్ధికి యువత మూలస్తంభాలు అని ఇలాంటి కార్యక్రమాలు మా విద్యార్థులు చేయటం నాకు చాలా సంతోషంగా ఉందని తెలియ చేసినారు. ఈ కార్యక్రమము లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ టి.జె. సతీష్ చంద్ర, కామర్స్ విభాగాధిపతి కాసెట్టి శ్రీనివాస్ రావు లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# సంఘ సంస్కర్త 'కందుకూరి'కు నివాళులర్పించిన మానవతా సేవా సంస్థ, గుడివాడ సభ్యులు



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** కందుకూరి వీరేశలింగం పంతులు 178 వ జయంతి మానవ స్వచ్ఛంద సేవా సంఘం ఆఫీసు నందు ఘనముగా పుష్పాంజలి ఘటించి.. ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. సాంఘిక సంస్కరణల అమలు చేసిన మహోన్నత వ్యక్తిగా కీర్తింపబడ్డాడు. అధ్యక్షుడు సీతారామస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించడం మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి.. వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ జాయింట్ సెక్రటరీ వెంకట మోహన్ రావు కోశాధికారి రాధాకృష్ణ కార్యవర్గ సభ్యులు సామి రామ మోహనరావు గంటా చంద్రశేఖర రావు కోన రామారావు నాగేశ్వర్ శర్మ మరదాని వెంకటేశ్వరరావు, శాయోజీరావు, కేశవరావు ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ మరి ఇతర సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కోరుతూ ఆయురారోగ్యాలు ఇవ్వాలని సంస్థ ఆకాంక్షిచారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎచీవర్స్ హవా



**కాకినాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో శాంతినగర్ ఎచివర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటుకున్నారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో ఎం. మేఘన బాలశ్రీ 470 మార్కులకు గాను 464 సాధించింది. ఫస్ట్ ఇయర్ బైపిసి లో బి. శివరాం 455 మార్కులకు 447 సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో ఎం ఎం జోష్న వెయ్యి మార్కులకు గాను 981 మార్కులు, సాధించింది. బైపీసీలో కే రుపినాసాగర్ 984 మార్కులు, ఏ .అమూల్య 984 మార్కులు సాధించారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో 92 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల కళాశాల వ్యవస్థాపకురాలు షమ్మ మిశ్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# డాక్టర్స్ సిబ్బంది అందుబాటులో ఉండాలి



**తిరువూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** తిరువూరులోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేపట్టిన ఆర్డీవో ఏ.కుమార్ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి వైద్య సదుపాయాలు అందుతున్నాయో లేదో అని రోగులతో మాట్లాడి అడిగితెలుసుకున్న ఆర్డీవో ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ప్రజలకు వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై వారికి అవగాహన కల్పించి వారి నుంచి ఫీడ్బ్యాక్ మంచిగా వచ్చేలాగా చూడాలని హాస్పిటల్ సూపరింటెంట్ కి సూచనలు ఇచ్చిన--ఆర్డీవో

# హనుమాన్ జంక్షన్ లో జరిగిన కొల్లి వెంకటేశ్వరరావు అంత్యక్రియలు





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ప్రముఖులు, లారీ యజమానుల సంగం అధ్యక్షులు కొల్లి వెంకటేశ్వరరావు ( 82 ) అంత్యక్రియలు గురువారం ఉదయం బాపులపాడు లో ఘనంగా నిర్వహించారు. బుదవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లో జరిగిన రోడ్ ప్రమాదంలో గాయాలకు గురైన కొల్లి వెంకటేశ్వరరావు ను చిన్నావుటపల్లి పిన్నమనేని సిద్దార్థ హాస్పటల్ కు తీసుకువెళ్ళినప్పటికి ఉపయోగం లేకుండా పోయింది.గురువారం జరిగిన అంత్యక్రియల్లో గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్, డాక్టర్ దుట్టా రామచంద్రరావు, దుట్టా అంజయ్య,విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు,తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, ఏపి అర్ డి సి మాజీ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు,ఎం పి పి ఎరగొర్ల నగేష్ ,జెడ్ పి టి సి సభ్యులు కొమరవల్లి గంగాభవాని, మాజీ జెడ్ పి టి సి సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్,వేగిరెడ్డి పాపారావు,మేడికొండ బుచ్చిబాపయ్య, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ ,చలసాని శ్రీనివాసరావు,దుట్టా శివన్నారాయణ, వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమా ప్రసాద్,బాపులపాడు సొసైటీ చైర్మన్ వడ్డి నాగేశ్వరరావు, శ్రీఅభయాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పావులూరి రామారావు,నందిగశీ స్వామి,టి డి పి టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్,మొవ్వా వేణుగోపాల్ ,హనుమాన్ ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, లింగం శ్రీధర్ ,వడ్డి వాసవీ దేవి,మూల్పూరి ప్రభుకాంత్, నన్నపనేని చలపతిరావు, పలువురు ప్రముఖులు అభిమానులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాపం వ్యక్తం చేశారు. హనుమాన్ జంక్షన్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

# స్వీయ గణనతో సమగ్ర సమాచారం

● జనాభా స్వీయ గణన చేసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

● ప్రతి కుటుంబం జనాభా గణనలో నమోదు కావాలి ● మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు

**రామచంద్రపురం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** భారతదేశ జనాభా గణన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన స్వగృహంలో స్వీయ గణన పోర్టల్ ద్వారా గురువారం తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఈ స్వీయ గణన విధానాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ వివరాలను స్వీయ గణన పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా సమగ్ర, ఖచ్చితమైన జనాభా గణనకు సహకరించవచ్చని మంత్రి తెలిపారు. ఇది దేశ అభివృద్ధికి కీలకమైన అంశమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల సరైన అమలుకు జనాభా గణన ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే జనాభా గణన సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, అవసరమైన సమాచారం సమయానికి అందించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని బాధ్యతా యుతంగా పాల్గొనాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె వి ఆర్ ఆర్ రాజు, సత్యం



వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనగణన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కందుకూరి జయంతి వేడుకలు



**పెడన,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాలెం నందు గురువారం కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు .ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ వార్డు గ్రహీత శ్రీ కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, గొప్ప సంఘసంస్కర్త, నవయుగ వైతాళికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులుగారు అని కొనియాడారు. ఈయన 1848 ఏప్రిల్ 16న మన ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో జన్మించిన తెలుగు వ్యక్తి ఈయన ముఖ్యంగా బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు .సమాజ సేవ కొరకు 1905లో" హితకారిణి" సమాజం అనే ధర్మ సంస్థను స్థాపించి తన యావదాస్తిని దానికి రాసిచ్చారు .ఈయన వితంతు పునర్వివాహాలు, స్త్రీ విద్య బాల్య వివాహాల నిర్మూలన కోసం పోరాడారు. తన పత్రిక అయిన 'వివేకవర్ధిని' ద్వారా సమాజంలో చైతన్యం కల్పించిన మహోన్నత వ్యక్తిఅని రాజశేఖర్ చరిత్ర వంటి రచనలతో తెలుగు సాహిత్యంలో నూతన వరవడిని సృష్టించారనీ ఈయనకు" గద్య తిక్కన "అనే బిరుదు కలదని ఈయనను" దక్షిణ భారత విద్యాసాగర్" గా పిలుస్తారని సూర్య ప్రకాష్ అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏసు పాదం మురళీకృష్ణ ప్రభ త్రివేణి రేఖ దుర్గా జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విజయ జూనియర్ కాలేజ్ హవా..

**చల్లపల్లి/అవనిగడ్డ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఇంటర్ పరీక్షా ఫలితాలలో స్థానిక విజయ జూనియర్ కాలేజ్ విద్యార్థులు స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధించి ఎప్పటిలాగే హవా కొనసాగించారు. సెకండ్ ఎంపీసీలో ఓలేటి భవ్య శ్రీ 1000 మార్కులకు గాను 990 మార్కులు ,సెకండ్ సీఈసీలో లో మల్లవోలు ప్రజ్ఞ 1000 మార్కులు గాను 972 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ లో ఇద్దరు విద్యార్థులు చోడేబోయిన లోకేష్ రాజు మరియు గొర్రెపర్తి పవన్ కుమార్ 466/470 మార్కులు సాధించగా ఫస్ట్ ఇయర్ బైపిసి లో 455 మార్కులు గాను 450 మార్కులు కేసాని హేమ, పెద్దిబోయిన హేమంత్ కృష్ణ లు సాధించి చల్లపల్లిలో ప్రథమ స్థానంలో నిలిచారు ఫస్ట్ సీఈసీ లో 500 మార్కులు గాను 487 మార్కులు దాసరి సుమల్య సాధించగా సెకండ్ ఇయర్ ఫలితాలలో 900 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 79 మంది ఉన్నారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో 400 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 128మంది ఉన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ , ప్రిన్సిపల్ షేక్ అబ్దుల్ రహీం , శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పెమ్మసాని రమేష్ బాబు మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. వేసవి శిబిరాల నిర్వహణ విధానంపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆరోగ్యం, పోషణ, వ్యక్తిత్వ వికాసం, విద్యా ప్రాముఖ్యత, లైంగిక మరియు ప్రజనన ఆరోగ్యం, బాల్య వివాహాల నివారణ, బాలల రక్షణ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చలు, అవగాహన కార్యక్రమాలు గ్రామ, వార్డు స్థాయిలో 11సంవత్సరాలు వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు గల కౌమార బాల బాలికలకు నిర్వహించబడతాయన్నారు. ఈ సమావేశాల ద్వారా కౌమార దశలో ఉన్న బాలబాలికలకు సరైన మార్గదర్శకత్వం




అందించడం, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి సహాయపడడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ సీనియర్ కన్సల్టెంట్ నర్సింహమూర్తి, యూనిసెఫ్ సీనియర్ కన్సల్టెంట్ మేరీ జాన్స్, పడాల చారిటబుల్ ట్రస్ట్ సీఈవో ప్రసాద్ మాట్లాడుతూ కిషోరి వికాసం గ్రూపుల ప్రాముఖ్యతను వివరించారు. బాలలపై జరిగే దుర్వినియోగం , బాల్య వివాహాలు వంటి సమస్యలపై చర్చిస్తూ, వీటి నివారణకు సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. హెచ్ఐవి/ఎయిడ్స్, లైంగిక, ప్రజనన ఆరోగ్యం , లైంగిక విద్య వంటి కీలక అంశాలపై నిపుణులు వివరణ ఇచ్చారు. ఈ ప్రాంతీయ సదస్సులో కాకినాడ, తూర్పు గోదావరి, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పోలవరం జిల్లాలకు చెందిన స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లు సి.హెచ్. లక్ష్మి, కె. నాగమణి, టి. శ్రీదేవి, కె. ఉమ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్. వెంకటరావు, మిషన్ కో-ఆర్డినేటర్లు, సీడీపీవోలు, డీసీపీవోలు, అధికారులు పాల్గొన్నారు

# ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని కొనసాగించాలి

● ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి ● ఐజి అశోక్ కుమార్



**కాకినాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఏలూరు రేంజ్ ఐజీ జీవిజి అశోక్ కుమార్ గురువారం కాకినాడ 2 టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ మరియు ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్లలో వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐజి వెంట ఉన్నారు. మొదట కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఐజీకి పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, కేసు ఫైళ్లు, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, మిస్సింగ్ కేసుల దర్యాప్తు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తరువాత ఇంద్రపాలెం, ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ స్టేషన్ రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆదేశించారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, రాత్రి గస్తీని ముమ్మరం చేసి నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫింగర్ ప్రింట్ పరికరాల వినియోగాన్ని పెంచి పాత నేరస్తుల గుర్తింపును సమర్థవంతంగా చేయాలని, మహిళల భద్రత కోసం రూపొందించిన "శక్తి యాప్"పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని తెలిపారు. ఈగల్ టీమ్‌తో సమన్వయం చేసుకుంటూ గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా, ఓపికగా వ్యవహరించి వారి సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా 'ఫ్రెండ్లీ పోలీసింగ్'పై ప్రజల్లో విశ్వాసం పెంచాలని ఐజీ పేర్కొన్నారు. అదేవిధంగా స్టేషన్ రిసెప్షన్ కౌంటర్, లాకప్ రూమ్, సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుద్ధ్యం మరియు భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ దేవ్ రాజ్ మనీష్ పాటిల్, ఎస్బీ డీఎస్పీ కెవివి సత్యనారాయణ, కాకినాడ 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎం అప్పలనాయుడు, రూరల్ సీఐ డి చైతన్య కృష్ణ, ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు, పిఠాపురం సీఐ జి శ్రీనివాసు, ఎస్సైలు జి వెంకటేష్, జానీ భాషా తదితరులు పాల్గొన్నారు.

# రేగుంటలో ఎక్సైజ్ దాడులు: 200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**నూజివీడు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నవోదయం 2.0" కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ కే. నాగ ప్రభు కుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి ఎ. అవులయ్య ఆదేశాల మేరకు ఈ దాడులు జరిగాయి. నూజివీడు మండలం రేగుంట గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 200 లీటర్ల బెల్లపు ఊటను ఎక్సైజ్ సిబ్బంది గుర్తించారు. వెంటనే దానిని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ క్రమంలో నేరస్థలం నుండి పారిపోయిన రేగుంటకు చెందిన కొమవరపు రవి పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎ. మస్తానయ్య మాట్లాడుతూ కీలక హెచ్చరికలు జారీ చేశారు. సారా తయారీకి బెల్లపు ఊటలు వేసే భూముల యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. భూ యజమానులు తమ పొలాల్లో అక్రమ కార్యకలాపాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూజివీడు స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో బెల్ట్ షాపులు నడిపినా, నాటు సారా తయారు చేసినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సారా తయారీకి సహకరించే బెల్లం వ్యాపారులపై కూడా నిఘా ఉంచినట్లు తెలిపారు.

**సమాచారం అందించండి:** నాటు సారా, అక్రమ మద్యంపై సమాచారం ఉన్నవారు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మొబైల్ నంబర్ 9440902462 కు ఫిర్యాదు చేయవచ్చని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# పోషకాల ఆహారంతో నే ఆరోగ్యం..

● లీ ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచిత మోగా వైద్య శిబిరం. ● రక్తహీత మెరుగుపర్చుకున్నేందుకు శ్రద్ద చూపాలి. ● ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలి.






**విశాఖపట్నం,పెందుర్తి,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఆరోగ్యాన్ని కాపాడుకున్నేందుకు ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని,ప్రధానంగా పోషకాలతో కూడిన అహారాన్ని తీసుకోవడం ద్వారా శరీర ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవచ్చని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. తీసుకున్నేందుకు విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, నరవలోని బెహరా నర్సింగ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 250 మంది నర్సింగ్ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం ప్రధానంగా విద్యార్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు వీటిల్లో ముఖ్యంగా ఆంత్రోపోమెట్రిక్ పరీక్షలు (ఎత్తు, బరువు కొలతలు) హీమోగ్లోబిన్ పరీక్ష (రక్తహీనత గుర్తింపు) బాడీ కాంపోజిషన్ విశ్లేషణ పోషకాహార సంప్రదింపులు పరీక్షల అనంతరం, న్యూట్రిషనిస్ట్ నివేదికలను సమీక్షించి, రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని ఎలా పెంచుకోవాలి మరియు శరీర ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లీ ఫౌండేషన్,లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలా రాణి హాజరయ్యాడు ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వేసవిలో ద్రవ పదార్థాలు అధిక మొత్తంలో తీసుకోవాలని,నాణ్యమైన పోషకాలు కలిగిన అహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కో ఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి, న్యూట్రిషనిస్ట్ మాధురి, మరియు క్రాంతి పాల్గొన్నారు. అలాగే బెహరా నర్సింగ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ బెహరా విజయ చైతన్య , ప్రిన్సిపాల్స్ ఎన్. వరలక్ష్మి, డాక్టర్ ఎ. ఇందుమతి, మరియు జి.ఎన్.ఎం ప్రతినిధులు భాగ్యలత, పావని, లీ ఫార్మా టీమ్ సభ్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.సమిష్టి కృషితో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది.

# పవన్ కళ్యాణ్ పై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం-తాతపూడి గణేష్

**పెనమలూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** బోడె రామచంద్ర యాదవ్ నిరాహార దీక్షలో పవన్ కళ్యాణ్ పై తెలంగాణకు చెందిన శ్రీనివాస్ యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసైనికులు ఖండించారు. పోరంకి లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ మాట్లాడుతూ ఒక పార్టీ అధ్యక్షుడు అని చెప్పుకునే బోడే రామచంద్ర యాదవ్ ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు 2019 జనసేన టిక్కెట్ పై పోటీ చేసిన సంగతి మర్చిపోయారా అని గుర్తు చేశారు. జనసేన తరపున పోటీ చేసేంతవరకు నువ్వు ఎవరో కూడా రాష్ట్ర ప్రజానీకానికి తెలియదని అన్నారు. జనసేన ద్వారా గుర్తింపు తెచ్చుకున్న నువ్వు ఈరోజు జనసేన అధినేత పై నీ సభలో అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటే ఖండించకపోవడం సిగ్గుచేటని తెలిపారు. ఆంధ్రాలో నీకు మద్దతు ఇచ్చే వారు ఎవరూ లేరని తెలంగాణ నుంచి శ్రీనివాస్ యాదవ్ ని పిలిపించుకున్నావని.. శ్రీనివాస్ యాదవ్ తమ అధినాయకుడిని వాడు వీడు అని సంబోధించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు తమ నాయకుడి మీద ఉన్న గౌరవంతో శ్రీనివాస్ యాదవ్ ని తమ సైనికులు వదిలేశారు కానీ.. లేకపోతే జనసైనికుల పవర్ ఏంటో తెలంగాణకు చెందిన శ్రీనివాస్ యాదవ్ కు తెలిసేలా చేసేవాళ్ళమని హెచ్చరించారు. రాష్ట్రంలో బడుగు బలహీనులు, మైనారిటీ పక్షాన నిలిచే ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అని తెలిపారు . ఇన్ని ప్రభుత్వాలు మారిన మన్యం ప్రాంతాలు పట్టించుకోలేదని. అలాంటి కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో ఒక్కసారి స్వయంగా వెళ్లి చూడాలని హితువు పలికారు. పవన్ కళ్యాణ్ కృషితో దేశంలోనే పంచాయతీరాజ్ శాఖ ప్రథమ స్థానంలో నిలవడం ఆయన కృషికి నిర్వచనం అన్నారు. రామచంద్ర యాదవ్ తరఫున మాట్లాడడానికి పెయిడ్ ఆర్టిస్ట్ గా శ్రీనివాస్ యాదవ్ వచ్చాడని అన్నారు. బీసీల కోసం పార్టీ పెట్టడం తాము కూడా స్వాగతిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా




పార్టీలు ఏర్పాటు చేసుకోవచ్చని కానీ దానికి తగ్గట్టుగా ప్రవర్తించాలని గుర్తు చేశారు. అలాంటిది పెయిడ్ ఆర్టిస్టు లాంటి శ్రీనివాస్ యాదవ్ ని తీసుకొచ్చి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయిస్తే మాత్రం తాటతీస్తామని హెచ్చరించారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు రాష్ట్రస్థాయిలో గుర్తింపునిచ్చింది జనసేన పార్టీ అని. తెలిపారు. రాజకీయం హుందాగా చేయాలి కానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే మాత్రం జనసైనికుల నుంచి త్వరలోనే సమాధానం వస్తుందన్నారు. డబ్బు సంపాదించాలని ఉద్దేశం ఉంటే తమ అధినేత రాజకీయాలు వదిలేసి సినిమాలు చేసుకునేవారని.. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే కళ్యాణ్ బాబు రాజకీయాలలో కొనసాగుతున్నారన్నారు. తమ పార్టీ తరపున గెలిచిన 21 మంది శాసనసభ్యుల్లో ముగ్గురు బీసీలు, ఐదుగురు ఎస్సీ ఎస్టీ సభ్యులు ఉన్నారని. కులరహిత రాజకీయాలు చేయడం జనసేన ప్రధాన ఉద్దేశం అన్నారు. రాష్ట్రంలో కౌలు రైతులకు 30 కోట్లు ఇచ్చింది ఎవరైనా ఉన్నారు అంటే ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమేనని తెలిపారు. పేదవాడికి ఎక్కడ కష్టం ఉంటే అక్కడ కళ్యాణ్ బాబు ఉంటారని.. స్వయంగా దేశ ప్రధాని మెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. ఇంకోసారి తమ అధినేతపై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే ఇంటికొచ్చి మరి తాట తీస్తామని హెచ్చరించారు.

# కిశోరివికాసం పై అవగాహన సదస్సు




**కాకినాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** స్థానిక కలెక్టరేట్‌లోని వివేకానంద సమావేశ మందిరంలో గురువారం కిశోరి వికాసంపై ప్రాంతీయ సద స్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల సాధికారిత, భద్రత, విద్యా నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా వివిధ అంశాలపై చర్చలు జరిగాయి. స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి వర్చువల్ సమావేశంలో పాల్గొని కీలక సూచనలు చేశారు. కిశోరి బాలికల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కిశోరి వికాసం వేసవి సమావేశాలు మే 1వ తేదీ నుండి జూన్ 10వరకు నిర్వహించబడతాయన్నారు. సంబంధిత అధికా రులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కౌమార బాలబాలికలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, కిశోరి వికాసం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కిశోరి దశలో బాలికలకు సరైన మార్గదర్శకత్వం, ఆరోగ్య పరిరక్షణ, విద్య, నైపుణ్యాల అభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. బాలికల సాధికారితకు ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్ట్ సి హెచ్ లక్ష్మి మాట్లాడు తూ, కిశోరి వికాసం కార్యక్రమ లక్ష్యాలు, మార్గదర్శకాలను వివరించారు.

# నాగాయలంక లో రోడ్డు ప్రమాదం

**నాగాయలంక: అవనిగడ్డ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** నాగాయలంక సాయిబాబా గుడి వద్ద కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తాపడి పదిమందికి పైగా గాయాలయ్యాయి . గమనించిన స్థానికులు వెంటనే ప్రమాద బాధితులను అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో ముగ్గురు పరిస్థితి విషమం గా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నంతరలించారు. ప్రమాద బాధితులందరూ నాగాయలంక మండలం గణపేశ్వరం గ్రామానికి చెందిన వారు కాగా కూలీ పనులకు వెళ్ళే క్రమంలో ప్రమాదం బారిన పడ్డారు.క్షతగాత్రులను అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురు పరామర్శించి దైర్యం చెప్పారు.

# పెడన మండల తొలి మాజీ ఎంపీపీ సౌభాగ్యవతి మృతి

-శ్రద్ధాంజలి ఘటించిన బూరగడ్డ ఉప్పాల



**పెడన,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** పెడన మండల పరిషత్ అధ్యక్షురాలు నల్లమోతు సౌభాగ్యవతి గురువారం ఉదయం మృతి చెందారు. ఆమె వయస్సు 89 సంవత్సరాలు. దివంగత సీనియర్ రాజకీయ నాయకుడు ప్రకాశరావు భార్య ఈమె. ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు వీరికి. 1987వ సంవత్సరంలో ఈమె ఎంపీపీగా పని చేశారు. ప్రత్యక్ష ఎన్నిక లో ఆమె గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆమె ఎంపీపీగా పని చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈమె ఎంపీపీగా గెలుపొందారు. అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు కూడా ఆమె ఎవరి ప్రలోభాలకు లొంగేవారు కాదు అప్పట్లో ఎంపీపీలకు పవర్స్ ఎక్కువగా ఉండేవి. తాను అనుకున్నది చేసేవారు కానీ సిఫారసులకు కూడా అంతగా ప్రాధాన్యత ఇచ్చేవారు కాదు. గత కొన్ని రోజులుగా ఆమె తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతూ చనిపోయారు. టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బురగడ్డ వేదవ్యాస్ వైసీపీ నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పాల రాము సౌభాగ్యవతి మృతి పట్ల సంతాపం తెలిపారు. చేవేంద్ర గ్రామంలో ని ఆమె నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే కమలాపురం డిసి చైర్మన్ నల్లమోతు చంద్రమోహన్ రావు ఎంపీపీ రాజులపాటి వాణి వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గరికపాటి రామా నాయుడు కొండవీటి నాగబాబు కూడా సంతాపం తెలిపారు

# బూరగడ్డకు 'జాతీయ'స్థాయి గుర్తింపు... అభిమానుల ఆనందం



**పెడన,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** మాజీ శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న బూరగడ్డ వేదవ్యాస్ కు పార్టీలో జాతీయస్థాయి గుర్తింపు లభించడం పట్ల ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి నూతనంగా ప్రకటించిన కమిటీలో వ్యాస్ కు జాతీయ ఉపాధ్యక్షుడి గా పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వంలో ఆయనకు ఏదైనా నామినేటెడ్ పోస్టు లభిస్తుందని ఆయన అభిమానులు గత రెండు సంవత్సరాలుగా ఆశగా ఉన్నారు. అదిగో ఇదిగో అంటూ రెండు సంవత్సరాల కాలం గడిచి పోయింది. ఈలోగా ఆయనను ఈ పదవి వరించింది. పార్టీ పరంగా చూసుకుంటే ఈ పదవి తో ఆయనకు మైలేజీ పెరిగినట్టే చెప్పవచ్చు. రాబోయే నామినేటెడ్ పోస్ట్ కు ఈ పదవి అడ్డంకి కాదనేది పలువురి భావన. జాతీయస్థాయి గుర్తింపునిచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు కు వ్యాస్ కృతజ్ఞతలు తెలిపారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188